# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 13, ఫిబ్రవరి 2026 16 పేజీలు


# నేడే.. ఓట్ల లెక్కింపు

## గెలుపుపై పార్టీల ధీమా



## భద్రత కట్టుదిట్టం

**భద్రతా చర్యలు కట్టుదిట్టం:** జిల్లాలో కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు అధికారులు చేశారు. కేంద్ర బలగాలతో పాటు పోలీసులు సంయుక్తంగా విధులు నిర్వహించనున్నారు.కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో బిఎన్ఎస్ 163 సెక్షన్ అమల్లో ఉంచి గుంపులు గుమికూడకుండా చర్యలు తీసుకొనున్నారు. కౌంటింగ్ హాలులోకి గుర్తింపు పత్రాలు కలిగిన అభ్యర్థులు, వారి ఏజెంట్లు, ఎన్నికల సిబ్బందికే ప్రవేశం కల్పించనున్నారు. సీసీటీవీ కెమెరాల పర్య వేక్షణలో ప్రతి దశను నిర్వహించనున్నారు.

**ఎన్నికల విశేషాలు:** కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది.

2 లో..



**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు నేడు ప్రకటించనున్న నేపథ్యంలో రాజకీయ వర్గాలు, అభ్యర్థులు, ఉత్కంఠ వాతావరణం నెలకొంది. బుధవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగియగా, అందరి దృష్టి ఓట్ల లెక్కింపుపై కేంద్రీకృతమైంది. ఈ ఎన్నికలు నగర భవిష్యత్తు అభివృద్ధికి దిశానిర్దేశం చేయనున్న కీలక ఘట్టంగా ప్రజలు భావిస్తున్నారు.

**కౌంటింగ్‌కు విస్తృత ఏర్పాట్లు:**

ఎన్నికల అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఓట్ల లెక్కింపు గురువారం ఉదయం 8 గంటలకు నుంచి జిల్లాలోని కౌంటింగ్ కేంద్రాల్లో ప్రారంభమవుతుంది.కరీంనగర్ నగర పరిధిలోని అన్ని వార్డుల ఓట్ల లెక్కింపుకు ప్రత్యేక హాళ్లు సిద్ధం చేశారు. ప్రతి టేబుల్ వద్ద ఎన్నికల సిబ్బంది, పర్య వేక్షకులు, అభ్యర్థుల ఏజెంట్లు హాజరుకానున్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేపట్టి, అనంతరం బ్యాలెట్ బాక్స్ లో నమోదైన ఓట్లను రౌండ్ వారీగా లెక్కించనున్నారు. ప్రతి రౌండ్ అనంతరం ఫలితాలను అధికారికంగా ప్రకటించనున్నారు. పూర్తి పారదర్శకత కోసం మొత్తం ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేయనున్నారు.



2 లో..

# పెద్దపల్లి బాలసదన్‌లో.. ఫుడ్ పాయిజన్

- 32 మంది చిన్నారులకు అస్వస్థత
- పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురు విద్యార్థినీలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బాలసదన్‌లో బుధవారం రాత్రి తీవ్ర కలకలం రేగింది. రాత్రి భోజనం ముగించుకున్న తర్వాత చిన్నారులు ఒక్కొక్కరుగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. రాత్రి సుమారు 10:30 గంటల ప్రాంతంలో సదన్‌లో ఉన్న 32 మంది చిన్నారులకు వరుసగా వాంతులు ప్రారంభం కావడంతో నిర్వాహకులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన జిల్లా ప్రొటక్షన్ ఆఫీసర్ నిర్మల, సిబ్బంది చిన్నారులందరినీ చికిత్స నిమిత్తం పెద్దపల్లి



2వ పేజీలో...

# ఓటర్ల తీర్పు ఎవరి తల రాతను మారుస్తుందో...

- బ్యాలెట్ బాక్స్‌ల్లో నిక్షిప్తమైన అభ్యర్థుల భవితవ్యం
- నేడు మున్సిపల్ ఓట్ల లెక్కింపు...
అనుచరులతో లెక్కల్లో అభ్యర్థులు
- ఉదయం 8 గంటలకు ప్రారంబం
- అభ్యర్థుల్లో ఉత్కంఠ రేపుతోన్న ఎన్నికలు

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ః**

ఓటరు తన మనసులో మాట భయట పెట్టనపుడు...పలితం ఎలా ఉంటుందోన్న భయం అభ్యర్థులను వెంటాడుతోంది. మున్సిపల్ ఎన్నికలు ముగిసి బ్యాలెట్ బాక్స్‌లు స్ట్రాంగ్ రూంలో ఉన్నాయి. ఎన్నికల పలితాల వేళ అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బ్యాలెట్ బాక్స్‌ల్లో నిక్షిప్తమై ఉన్న ఓటర్ల తీర్పు ఎవరి తలరాతను

# నేడే ఓట్ల లెక్కింపు

## మొదటి పేజీ తరువాయి..

కొన్ని వార్డుల్లో త్రికోణ పోటీ, మరికొన్ని చోట్ల చతుర్ముఖ పోటీ కనిపించే అవకాశం ఉన్నట్లు సమాచారం. యువ అభ్యర్థులు, మహిళా అభ్యర్థులు అధిక సంఖ్యలో పోటీ చేయడం ఎన్నికల్లో ప్రత్యేకతగా నిలిచింది. స్వతంత్ర అభ్యర్థులు గణనీయంగా రంగంలోకి దిగారు. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ ప్రజల మద్దతు కోరారు. ప్రచార సమయంలో ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, సామాజిక మాధ్యమాల వినియోగం విస్తృతంగా జరిగింది. అభ్యర్థులు ప్రధానంగా నగర అభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. రోడ్ల మరమ్మతులు, డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం, పారిశుద్ధం, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ వంటి సమస్యలు ప్రధాన అజెండాగా నిలిచినట్లు తెలుస్తోంది. పట్టణ ప్రణాళిక, పార్కుల అభివృద్ధి, కాలుష్య నియంత్రణ, డిజిటల్ సేవల విస్తరణ వంటి అంశాలపై కూడా హామీలు అభ్యర్థులు ఇచ్చారు. ప్రజలు కూడా తమ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉండే ప్రతి నిధులను ఎన్నుకోవాలనే ఆశతో పెద్దఎత్తున పోలింగ్‌లో పాల్గొన్నారు.

### రాజకీయ పార్టీల అంచనాలు:

ఫలితాలపై ప్రధాన రాజకీయ పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. మెజారిటీ సాధించి కార్పొరేషన్ పీఠాన్ని దక్కించుకోవాలని అన్ని పార్టీలు వేచిచూస్తున్నాయి. కొన్నిచోట్ల గట్టి పోటీ నెలకొనడంతో ఫలితాలపై స్పష్టత రాకపోవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. హంగ్ పరిస్థితి ఏర్పడే అవకాశముంటే, స్వతంత్రులు లేదా చిన్న పార్టీల మద్దతు కీలకమయ్యే అవకాశం లేకపోలేదు. ఫలితాల అనంతరం రాజకీయ సమీకరణాలు వేగంగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### మేయర్ ఎన్నికపై దృష్టి:

కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ పదవుల ఎన్నికపై కూడా ఆసక్తి నెలకొంది. మెజారిటీ సాధించిన పార్టీకి ఈ పదవులు దక్కే అవకాశముంది. హంగ్ పరిస్థితి తలెత్తితే మేయర్ ఎన్నిక మరింత ఆసక్తికరంగా మారవచ్చు. నగర అభివృద్ధి దిశను నిర్ణయించే కీలక బాధ్యత మేయర్‌పై ఉండడంతో ఈ ఎన్నిక ప్రాధాన్యం సంతరించుకుంది.

### ప్రజల ఆశలు, అభిలాషలు:

నగర ప్రజలు కొత్త పాలకవర్గం తమ సమస్యలను పరిష్కరించాలని ఆశిస్తున్నారు. ముఖ్యంగా పారిశుద్ధం, తాగునీరు, ట్రాఫిక్ సమస్యలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాల్లో స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కునేలా పారదర్శక పాలన అందించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడు తున్నారు. నేడు వెలువడనున్న కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు నగర రాజకీయాల్లో కీలక మలుపుగా మారనున్నాయి.

ఎవరు అధికారంలోకి వస్తారన్న ఉత్కంఠతో రాజకీయ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే పాలన అందించగల నాయకత్వం అవతరించాలనే కోరిక ప్రజల నుంచి వ్యక్తమవుతోంది.

# పెద్దపల్లి బాలసదన్‌లో ఫుడ్ పాయిజన్

## మొదటి పేజీ తరువాయి..

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న డీసీహెచ్ఎస్ వెంటనే స్పందించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ కే.శ్రీధర్ ఆధ్వర్యంలో వైద్యులతో అత్యవసర చికిత్స అందించారు. అయితే ఇందులో 26 మంది సురక్షితంగా ఉండగా, వారికి పిడియాట్రిక్ డాక్టర్



వాసు దేవ రెడ్డి వారికి ప్రాథమిక చికిత్స చేసి, మందులు అందించారు. ప్రస్తుతం 6 గురు విద్యార్థులు చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న వారిలో సంద్ర శ్రావణి, తుమ్మల అంజలి, కల్వల అమూల్య, మన్యం శ్రీలక్ష్మి, మన్యం !!కష్ణకుమారితోపాటు మరో విద్యార్థినీ ఉన్నారు. అయితే చిన్నారులు తీసుకున్న ఆహారంలో లోపం ఉందా లేక వారు తాగిన నీరు ఏమైనా కలుషితం అయ్యిందా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం విద్యార్థులందరూ క్షేమంగానే ఉన్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ కే.శ్రీధర్ తెలిపారు.

# ఓటర్ల తీర్పు ఎవరి తల రాతను మారుస్తుందో...

## మొదటి పేజీ తరువాయి..

మారుస్తుందోనన్న ఉత్కంఠ సహజంగానే అందరిలో ఉంది. ఈ సారి మున్సిపల్ ఎన్నికలు గతంలో కంటే బిన్నంగా ఉన్నాయి. ప్రజల ఓటింగ్ సరళి అంచనాలకు అందని పరిస్థితి నెలకొంది. గెలుపు ఓటముల స్వల్ప తేడా పోలింగ్ శాతం పెరిగినా లేదా తగ్గినా అది ఎవరికి లాభిస్తోందోనన్న లెక్కల్లో అభ్యర్థులు మునిగిపోయారు. ప్రస్తుతం ఓటరు నాడి పట్టుకోవడం ఎవరి తరం కావడం లేదు. బాక్సులు తెరిచే వరకు ప్రతి అభ్యర్థి తనదే గెలుపు అని ధీమాగా ఉన్నా లోలోపల మాత్రం పలితంపై తీవ్ర ఉత్కంఠ ఉంది. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఇతర అభ్యర్థులందరు తమ అనుచరులతో కలిసి బూత్ లెవల్ ఓటింగ్‌ను విశ్లేషించుకుంటూ గెలుపు అవకాశాలపై లెక్కలు వేసుకుంటున్నారు. పలితాలు వెలువడే వరకు నరాలు తెగే ఉత్కంఠ మాత్రం తప్పడం లేదు. గత వారం రోజులుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటిల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇతరులు గెలుపు కోసం హోరిహోరిగా ప్రచారం నిర్వహించి ఎన్నికల పోలింగ్ ముగియడంతో అందరి దృష్టి కౌంటింగ్ కేంద్రాలపై నిలిచింది. డబ్బులు, మద్యం విచ్చల విడిగా పంపిణీ చేయడంతో భయట మాదే విజయం అన్నప్పటికి అభ్యర్థులు మాత్రం లోలోపల భయపడుతున్నారు. సిరిసిల్ల మున్సిపల్ బరిలో 39 వార్డులకు గాను 170 మంది అభ్యర్థులు పోటిలో ఉన్నారు. వేములవాడలో 28 వార్డులుండగా 113 మంది అభ్యర్థులు పోటిలో ఉన్నారు. క్రాస్ ఓటింగ్, తటస్థ ఓటర్లు ఎవరికి ఓటు వేశారనే విషయం మాత్రం తెలుసుకోవడం కష్టంగా మారింది. వార్డుల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులందరు వెయ్యి రూపాయల నుంచి మొదలుకొని 8 వేల వరకు ఓటర్లకు అందించారు. అందరి అభ్యర్థుల వద్ద డబ్బులు తీసుకున్న ఓటర్లు ఎవరికి ఓట్లు వేస్తారనే అంశం మాత్రం భయటకు చెప్పకపో వడంతో ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందోననే భయం అభ్యర్థులను వెంటాడుతోంది. ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించడానికి భారీగా నగదు, మద్యం పంపిణీ చేయడంతో తమకుఅనుకూలంగా ఉంటుందని బావించే అభ్యర్థులు తాము పెట్టిన ఖర్చు వృథా అవుతుందేమోనని పలువురు తలలు పట్టుకుంటున్నారు. జిల్లాలో రెండు మున్సిపాలిటిలు సిరిసిల్ల, వేములవాడలో ప్రధాన పార్టీల మద్య పోటీ ఉన్నప్పటికి పలు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు చీల్చే ఓట్లు గెలుపుఓటములను తలకిందులు చేసే అవకాశం ఉంది.

### గెలుపు గుర్రాలు ఎవరు...?

ఎవరు గెలుస్తారనేది ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి కనిపిస్తోంది. బ్యాలెట్ బాక్స్‌ల్లో నిక్షిప్తమైన ఉన్న అభ్యర్థుల భవితవ్యం శుక్రవారం మద్యాహ్నాం వరకు తేలనుంది. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంబం చేయనున్నారు. సిరిసిల్ల ఓట్ల లెక్కింపు సినారె కళామందిరంలో, వేములవాడ సినారె కళామందిరంలో ఓట్ల లెక్కింపుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రజల తీర్పు బ్యాలెట్ బాక్స్‌ల్లో ఉండడంతో పెట్టెలు తెరుచుకుంటేనే అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

# పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

నేడు నిర్వహించనున్న పురపాలక సంస్థల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలోని మిని ఫంక్షన్ హాలులో ఓట్లు లెక్కింపు ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్ వైజర్లకు ప్రత్యేక శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్లులెక్కింపు కేంద్రంలో అనుసరించాల్సిన నియమావళి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, టేబుల్‌వైజ్ కౌంటింగ్ విధానం, బాలెట్ పేపర్లు వేరు చేయుట, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విధానం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాజిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తయ్యే సరికి ఫలితాలను సమగ్రంగా నమోదు చేసి, సంబంధిత అభ్యర్థుల ఏజెంట్లు సంతకాలు తీసుకోవాలని, తదుపరి పరిశీలకుల అనుమతితో విజేతలను ప్రకటించాలని అధికారులకు సూచించారు.

# కోటగుళ్లను సందర్శించిన జిల్లా ఎస్పీ సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గణపురం మండలంలోని ప్రసిద్ధ కోటగుళ్లను నేడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవుడి ఆశీస్సులు పొందారు. మహాశివరాత్రి వేడుకల సందర్భంగా ఆలయం వద్ద చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు (బందోబస్తు) పై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.



# ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు

### 3 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహణ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



భూపాలపల్లి మున్సిపాలిటీకి నిర్వహించబడిన ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. ఓట్ల లెక్కింపును పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు డా బిఆర్ అంబేడ్కర్ క్రీడా ప్రాంగణంలోని మిని ఫంక్షన్ హాలులో మొత్తం 10 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి టేబుల్‌కు ఒకరేసి 10 మంది రిటర్నింగ్ అధికారులు నియమించినట్లు తెలిపారు. అదనంగా కౌంటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షి ంచేందుకు 12 మంది టేబుల్ సూపర్‌వైజర్లు, 20 మంది అసిస్టెంట్లు, అలాగే ఇతర సహాయక సిబ్బంది 40 మందిని నియమించినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపును మొత్తం 3 రౌండ్లలో పటిష్ట పర్యవేక్షణ, వీడియో గ్రఫి మధ్య నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రౌండ్ అనంతరం ఫలితాలను స్పష్టంగా ప్రకటించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారం, పారదర్శకంగా జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ స్పష్టం చేశారు.

# నేడు బయ్యారంలో శంకర్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

బయ్యారం, ప్రభాత వార్త, ఫిబ్రవరి 12.



బయ్యారం మండల కేంద్రంలో నేడు బయ్యారం గ్రామపంచాయతీలో తినేత్రి ఫౌండషన్, శంకర ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ గుగులోత్ శాంతి తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు అలాగే క్యాన్సర్ వ్యాధి బాధితులకు ఉచిత పరీక్షలు నిర్వహించబడునన్నారు. ఈ సందర్భంగా బయ్యారం సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల వద్దకే డాక్టర్లు వస్తున్నందున ప్రజలు ఈ ఉచిత మెగా క్యాంప్ ని ఉపయోగించుకొగలని సర్పంచ్ ప్రజలను కోరారు.

# దేశవ్యాప్త సమ్మెతో సింగరేణికి భారీ దెబ్బ

**-ఒకే రోజులో రూ.77 కోట్ల ఉత్పత్తి నష్టం**

**-కార్మికులకు రూ.12 కోట్ల వేతన కోత**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు గురువారం నిర్వహించిన దేశవ్యాప్త సమ్మె సింగరేణి కాలరీస్ సంస్థపై తీవ్ర ప్రభావం చూపింది. ఒకే రోజు సాగిన సమ్మె కారణంగా బొగ్గు ఉత్పత్తి పూర్తిగా స్తంభించిపోవడంతో సంస్థకు సుమారు రూ.77 కోట్ల మేర ఆర్థిక నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఉత్పత్తి నిలిచిపోవడం మాత్రమే కాకుండా, సమ్మెలో పాల్గొన్న కార్మికులు కూడా సుమారు రూ.12 కోట్ల మేర వేతనాలను కోల్పోయినట్లు సమాచారం.సమ్మె ప్రభావం సింగరేణి పరిధిలోని కీలక ఏరియాల్లో స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం, భూపాలపల్లి తదితర ప్రాంతాల్లో భూగర్భ గనులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల్లో మైనింగ్ కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. సాధారణంగా రోజువారీ లక్ష్యాలను అధిగమిస్తూ ఉత్పత్తి కొనసాగించే గనుల్లో పనులు ఆగిపోవడంతో బొగ్గు నిల్వలపై ఒత్తిడి పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. బొగ్గు తవ్వకం, రవాణా, లోడింగ్, డిస్పాచ్ తదితర అనుబంధ కార్యకలాపాలు కూడా దాదాపు నిలిచిపోయాయి.దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కొత్త కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియను నిలిపివేయాలని ప్రధానంగా డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలు ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. కార్మిక హక్కులు క్షీణిస్తున్నాయని, భద్రతా ప్రమాణాలు బలహీనపడే ప్రమాదం ఉందని సంఘాల నాయకులు ఆరోపించారు. సింగరేణి వంటి లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచే విధానాలను వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.ఈ సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు కూడా స్వచ్ఛందంగా పాల్గొనడం గమనార్హం. దాంతో అనేక గనుల్లో పనులు పూర్తిగా స్తంభించాయి. కొద్ది చోట్ల అత్యవసర సేవలను కొనసాగించేందుకు యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు




చేసినప్పటికీ, ఉత్పత్తి పరంగా గణనీయమైన లోటు తలెత్తినట్లు తెలుస్తోంది. సమ్మెకు బి.ఆర్.ఎస్, సి.పి.ఐ, సి.పి.ఎం తదితర రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించాయి. కార్మికుల న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలుపుతున్నామని ఆయా పార్టీల నాయకులు వెల్లడించారు.మరోవైపు, ఒకరోజు ఉత్పత్తి నిలిచిపోవడం సంస్థ ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశముందని యాజమాన్యం వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి సమ్మెలు సంస్థపై అదనపు భారం మోపుతున్నాయని పేర్కొంటున్నారు. రోజువారీ ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం సవాలుగా మారే అవకాశముందని అధికారులు సూచిస్తున్నారు.కార్మికుల పరంగా చూస్తే, ఒకరోజు వేతన నష్టం కూడా గణనీయంగానే ఉందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. తమ హక్కుల కోసం తాత్కాలిక నష్టాన్ని భరించాల్సి వచ్చినా, దీర్ఘకాల ప్రయోజనాల దృష్ట్యా ఈ సమ్మె అవసరమైందని వారు స్పష్టం చేస్తున్నారు. భవిష్యత్తులో చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మొత్తంగా ఫిబ్రవరి 12న జరిగిన దేశవ్యాప్త సమ్మె సింగరేణి సంస్థకు ఆర్థికపరంగా గట్టి దెబ్బతీసినప్పటికీ, కార్మిక సమస్యలు మరోసారి ప్రధాన చర్చకు రావడానికి దోహదపడింది. సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలన్న డిమాండ్ కార్మిక వర్గాల నుంచి వినిపిస్తోంది. ఉత్పత్తి పునరుద్ధరణకు చర్యలు ప్రారంభించిన యాజమాన్యం, తదుపరి రోజుల్లో సాధారణ స్థితి నెలకొంటుందని ఆశిస్తోంది.

## నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా

రామగిరి ప్రభాతవార్త:



దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన సమ్మె విజయవంతమైంది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. రామగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ జేఏసీ నాయకులు ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. అంతకుముందు పన్నూర్ ఎక్స్ రోడ్ నుండి ర్యాలీగా బయలుదేరి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తెలంగాణ చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కోట రవీందర్ రెడ్డి, వై.వి రావు, నాగేల్లి సాంబయ్య, దొప్పటి కొమురయ్య నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 40 కోట్ల కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రక్షణ ఉన్న 29 కార్మిక చట్టాలను తొలగిస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను తయారుచేసి కార్మికులను కార్మిక సంఘాల వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్న నాలుగు లేబర్ కోడులను అమలును తీవ్రంగా వ్యతిరేకించారు. ఎంతోమంది కార్మికుల త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న కార్మికుల హక్కులను చట్టాలను యథావిధిగా కొనసాగించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మె చేపడతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ నాయకులు ఎమ్మార్సీ రెడ్డి, దేవ శ్రీనివాస్, ఎల్లంకి రామారావు, అల్లం తిరుపతి, సైన్న సత్యనారాయణ, రామిండ్ల మనోహర్,ఉడుత శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ శానిటేషన్ కార్మికులకు కార్పొరేషన్ జీతాలు పెంచాలి

మంథని రూరల్ ప్రభాతవార్త:



దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో మంథని ప్రభుత్వ హస్పటల్ శానిటేషన్ కార్మికులు పాల్గొని ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి జీతాలు పెంచాలని కోరారు. ఈ సందర్భంగా మంథని తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ హాస్పిటల్ కార్మికులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్న నిందితులు అరెస్ట్

**నలుగురు మైనర్లతో సహా ఏడుగురు రిమాండ్**

వరంగల్ క్రైం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పాటు హైదరాబాద్ నగరంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను సంగెం, సిసి ఎస్ పోలీసులు సంయుక్తంగా గురువారం అరెస్టు చేసారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 15లక్షల విలువ గల 15 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో నలుగురు మైనర్ నిందితులు కాగా, మరో ముగ్గురు నిందితులు దరాంగుల అంజి 21, హనుమకొండ, ఉర్సు సంతోష్ 27, జమ్మికుంట, కరీంనగర్ జిల్లాకు చెందిన జైదా రాము!!కష్ణ 32, వారిగా గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ, పట్టుబడిన ఒకే సామాజిక వర్గం, ఒకే ప్రాంతం, ఒకే చోట నివాసం ఉంటున్నారు. ఈ ముఠా పార్కుచేసి వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని విక్రయించడం ద్వారా వచ్చే డబ్బుతో జల్సాలకు పాల్పడ్డారు. ఈ నెల ఒకటవ తారీకున సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆశాలపల్లి గ్రామంలో ఒక ద్విచక్ర వాహనాన్ని నిందితులు చోరీ చేయడంతో, ఈ చోరీపై వాహన యజమాని సంగెం పోలీసులకు ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

## నేరాలు-దారుణాలు

## కుల బహిష్కరణ విషయంలో కేసు నమోదు

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కందన కుంట గ్రామంలో కుల బహిష్కరణ కేసు జగిత్యాల జిల్లాలో సంచలనగా మారింది. కందన కుంట గ్రామానికి చెందిన ఏదుల రాజేశం (45) అనే వ్యక్తి మరణించగా అంతిమ సంస్కారాల విషయంలో జరిగిన తీరుపై గ్రామ పరిపాలన అధికారి ఎస్.కె రఫీ అహ్మద్ ఫిర్యాదు మేరకు కుల బహిష్కరణ విధించిన వారిపై కేసు నమోదు చేయబడిందని ఎస్. ఐ రాజు తెలిపారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు కందన కుంట గ్రామ పరిపాలన అధికారి కథనం మేరకు కందన కుంట గ్రామానికి చెందిన కోమిరే పోశయ్య కుటుంబ వ్యవహారాల విషయంలో కుల బహిష్కరణ విధించడం జరిగిందన్నారు.కుల బహిష్కరణకు గురైన వ్యక్తి అంతిమ సంస్కరణలో పాల్గొనుటకు రాగా సంఘ కులస్తులు అందరూ అంతిమ సంస్కారాలు దూరంగా ఉన్నారని కుల బహిష్కరణ కు కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి అని గ్రామ పరిపాలన అధికారి ఫిర్యాదు ఇవ్వగా బీర్ పూర్ ఎస్.ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి

సారంగాపూర్ ప్రభాతవార్త:



మండలంలోని రంగపేట గ్రామానికి చెందిన మేను సుందర్ రావు (60) గ్రామంలో మల్టిపుల్ వర్కర్ ఎలక్ట్రిషన్ పనులు చేస్తు టున్నాడు.గురువారం ఉద యం అందాద 11:30 గంటల సమయంలో కరెంటు పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి చనిపోయినట్లు ఎస్సై గీత తెలిపారు.భార్య యేసు రత్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సారంగాపూర్ ఎస్సై పి.గీత తెలిపినారు.

## మున్సిపల్ కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వర్ధన్నపేట ఫిబ్రవరి 12 ప్రభాత వార్త

రెండవ ఆర్డినరీ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఆమె క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి. కౌంటింగ్ హాల్స్‌లో ఏర్పాటు చేసిన టేబుళ్ల సంఖ్య, సిబ్బంది నియామకంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ భద్రత, సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను పర్యవేక్షించారు. ప్రతినిధుల వసతులు అభ్యర్థులు వారి ప్రతినిధుల కోసం చేసిన ప్రత్యేక ఏర్పాట్లను సమీక్షించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డీఆర్‌డీఓ సీఈఓ. రాంరెడ్డి, వరంగల్ ఆర్డీఓ సుమ, వర్ధన్నపేట సీఐ కె. శ్రీనివాసరావు, తహసిల్దార్ విజయ్ సాగర్, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పీజీ మూడో సెమిస్టర్ పరీక్షల పరిశీలన

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

పి.జి. మూడవ సెమిస్టర్ పరీక్షల నిర్వహణను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా.పి.శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. క్యాంపస్‌లోని కామర్స్ కళాశాల, నగరంలోని మాస్టర్ జీ డిగ్రీ కాలేజీ, న్యూ సైన్స్ డిగ్రీ అండ్ పి.జి. కాలేజీలలో పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల తీరుతెన్నులను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. నరసింహా చారి, అధ్యాపకులు డా.ప్రగతి, డా.ఫణీంద్ర తదితరులు వీరి వెంట ఉన్నారు.

కోరుట్ల వార్త

## నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని

# కార్మికుల ర్యాలీ నిరసన ధర్నా

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన కార్మిక రైతు ప్రజా వ్యతిరేక నాలుగు చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు డిమాండ్ చేశారు. గురువారం రోజున కోరుట్ల మెట్ పల్లి డివిజన్ కేంద్రంలోని అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ మధ్యాహ్న భోజన కార్మికులు మున్సిపల్ కార్మికులు బీడీ కార్మికులు ఏఐటీయూసీ, ఇతర జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఒక్కరోజు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా మెరుపు సమ్మె చేపట్టారని తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వివరిస్తుందని, కార్మికుల హక్కులు కాల రాస్తానికి 29 చట్టాలను నిలుపుదల చేసి నాలుగు లేబర్ కోడులను పార్లమెంటులో ఆమోదం కు పెట్టినారని వివరించారు. ఈ చట్టాల వల్ల కార్మికుల సమ్మె హక్కు సామాజిక భద్రత ఇతర హక్కులు




సంక్షేమ పథకాలు కోల్పోతారని పేర్కొన్నారు. 8 గంటల పని దినానికి బదులు 12 గంటలు పనిచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కార్మికులంతా ముక్తకంఠంతో బ్రిటిష్ ప్రభుత్వం తో పోరాడి సాధించుకున్న ఈ చట్టాలను కొనసాగించాలని కోరారు. కనీస వేతనం రూ. 26 వేల అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పాటించాలని, కాంట్రాక్ట్ కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలన్నారు. అంగన్వాడి మధ్యాహ్న భోజన ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని పిఎఫ్ గ్రాటివిటీ బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస పెన్షన్ రూ. 9వేల అమలు చేయాలని బీడీ పరిశ్రమలపై జిఎస్టిని పెంచే ప్రతిపాదనను విరమించుకోవాలని పేర్కొన్నారు. ఈ నెలలో జరుగుతున్న బడ్జెట్ పార్లమెంటు సమావేశాలలో ఈ సమస్యలను పరిష్కరించడానికి పూనుకోవాలని, లేని యెడల గతంలో మాదిరిగా చలో ఢిల్లీ కార్యక్రమం ఉంటుందని వివరించారు. కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను ఆడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తెలంగాణ అంగన్వాడి అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయి ఈశ్వరి, జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ్మ, ఏఐటీయూసీ రాష్ట్ర నేతలు మహ్మద్ ఉస్మాన్, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా నేతలు కూడా సరస్వతి, సంగం పద్మ, భాగ్య, మున్సిపల్ వర్కర్స్ జిల్లా నేతలు గంగారం, అశోక్, రమేష్, సాయి, శ్రీకాంత్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్

**కోరుట్ల, ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం కలిశారు. కోరుట్ల, మెట్ పల్లి పట్టణాలలో రేపు వెలువడబోయే మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దిగజారిన రాజకీయాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు ఫోన్ కాల్స్ చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నారని అలా చేరకపోతే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని బెదిరించడం అత్యంత దురదృష్టకరమని, ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారు..ప్రజల తీర్పును గౌరవించాల్సిన కాంగ్రెస్ నాయకులు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఎన్నికైన ప్రజాప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని, ఇలాంటి బెదిరింపులు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్యఅని బీఆర్ఎస్ అభ్యర్థులు ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రజల మద్దతుతో నిలబడతారన్నారు. ఈ నేపథ్యంలో కోరుట్ల, మెట్ పల్లి పట్టణాల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులకు తక్షణమే అదనపు పోలీసు భద్రత కల్పించాలని జిల్లా ఎస్పీ అధికారికంగా కోరారు. బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం, శాంతి భద్రతలు నిలబెట్టేందుకు పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల తీర్పును వక్రీకరించే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు..

## మున్సిపల్ కౌంటింగ్‌కు రామగుండం సిద్ధంవిజయోత్సవ ర్యాలీలు,

### బాణాసంచాపై నిషేధం సీపీ అంబర్ కిషోర్ ఝా

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గురువారం గోదావరిఖని డిగ్రీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లు మరియు కౌంటింగ్ కేంద్రాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీల్లో కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా ముగిసేలా మూడంచెల భద్రతను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ప్రస్తుతం కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులుగా చేరవద్దని, విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలకు ఎటువంటి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా బాణాసంచా కాల్చడం, డీజేల వినియోగంపై పూర్తిస్థాయిలో నిషేధం విధించారు. కౌంటింగ్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల వరకు బారికేడ్లు నిర్మించి, అనధికార వ్యక్తులు మరియు వాహనాల రాకపోకలను నియంత్రిస్తున్నట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డు ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతిస్తారని, మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కౌంటింగ్ హాల్‌లోకి తీసుకురావద్దని ఆయన హెచ్చరించారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం మొత్తం 1,075 మంది పోలీస్ సిబ్బందిని రంగంలోకి దించినట్లు సిపి వెల్లడించారు. అధికారులు, పోలీసులు, ఏజెంట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



## ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు

### 3 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహణ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

భూపాలపల్లి మున్సిపాలిటీకి నిర్వహించబడిన ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.ఓట్ల లెక్కింపును పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలోని మిని ఫంక్షన్ హాలులో మొత్తం 10 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి టేబుల్‌కు ఒకరేసి 10 మంది రిటర్నింగ్ అధికారులు నియమించినట్లు తెలిపారు. అదనంగా కౌంటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షి ంచేందుకు 12 మంది టేబుల్ సూపర్‌వైజర్లు, 20 మంది అసిస్టెంట్లు, అలాగే ఇతర సహాయక సిబ్బంది 40 మందిని నియమించినట్లు తెలిపారు.ఓట్ల లెక్కింపును మొత్తం 3 రౌండ్లలో పటిష్ట పర్యవేక్షణ, వీడియో గ్రఫీ మధ్య నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రౌండ్ అనంతరం ఫలితాలను స్పష్టంగా ప్రకటించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.కౌంటింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారం, పారదర్శకంగా జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ స్పష్టం చేశారు.



## మేడిపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2026 27 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో 100 సీట్లకు , 7 నుంచి 10 తరగతుల వరకు మిగిలిన సీట్లకు ప్రవేశ ప్రకటన వెలువడింది. దీనికిగాను ఎస్సీ ,ఎస్టీ, బీసీ, విద్యార్థులు 125 రూపాయలు ఓసి, విద్యార్థులు 200 రూపాయలు చెల్లించి ఆన్లైన్లో అప్లై చేసుకోవలసి ఉంటుందని ప్రిన్సిపల్ నాగ సుధారాణి తెలిపారు.

## కోటగుళ్లను సందర్శించిన జిల్లా ఎస్పీ సంకీర్త్

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గణపురం మండలంలోని ప్రసిద్ధ కోటగుళ్లను నేడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవుడి ఆశీస్సులు పొందారు. మహాశివరాత్రి వేడుకల సందర్భంగా ఆలయం వద్ద చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు (బందోబస్తు) పై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.



# చెరువు కట్ట విధ్వంసానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త:

నాగునూర్ గ్రామం లో ని నాగుల కుంట చెరువు కట్ట విధ్వంసానికి పూనుకుంటునటువంటి అసాంఘీక శక్తులపై చట్టపరమైన చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు గురువారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ రాశారు లేఖలో రాష్ట్రంలో, సాగునీటి సౌకర్యాల కల్పనకుతోడు, భూగర్భజల మట్టం పెంపునకు తోడ్పటముతోపాటు, జలవనరులు చెరువులు, కుంటలపై ఆధారపడే మత్స్యకారులకు (గంగపుత్రులు ముదిరాజ్ లు)ఉపాధి జీవనోపాధికి తోడ్పడేవిధంగా, ప్రభుత్వం చట్టపరమైన నిర్దిష్టమైన చర్యలు తీసుకొంటున్నప్పటికి గతంలో దాదాపు 4 మాసాల క్రితం . నాగునూర్ గ్రామ కు చెందిన నాగుల కుంట స్ల్యూస్ గేట్స్ ధ్వంసం చేసి, అసాంఘీక శక్తులు నాగుల కుంట చెరువులో నిలువ ఉన్న మొత్తము నీటిని తీసివేసినట్లు తెలిపారుఇట్టి చట్టవ్యతిరేకమైన చర్యను స్థానిక మత్స్య కార్మికులు, పోలీస్ శాఖకు రెవిన్యూ మరియు ఇరిగేషన్ శాఖకు ఫిర్యాదు చేయటంతో, సారంగపూర్ పోలీస్ వారు క్రిమినల్ కేసు కూడా నమోదు చేసినట్లు తెలిపారు తదుపరి ఇరిగేషన్ శాఖకు, లిఖితపూర్వకంగా, సంబంధిత శాఖకు, జిల్లా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విజ్ఞప్తి చేయగా, తిరిగి నాగుల కుంట స్ల్యూస్ నూతన గేట్స్ బిగించి నీటి నిలువకు చర్యలు తీసుకొంటుండగా, తిరిగి నాగునూర్ (ఆన్ సోషల్ ఎలిమెంట్స్) నాగుల కుంట 3 5 ట్రిప్ జేసిబి.తో ప్రయత్నం చేస్తున్నట్లు తెలియవచ్చిందని తెలిపారుప్రభుత్వంతోపాటు, రాష్ట్రంలోని అత్యున్నత న్యాయస్థానం కూడా రాష్ట్రంలోని చెరువులు, కుంటలను బఫర్ జోన్ ఫిక్సప్ తోపాటు, జలాశయాలను, కాపాడుటకు చర్యలు తీసుకొనుటకు, పేర్కొనబడినప్పటికి, ఈ విధమైన చట్ట వ్యతిరేకమైన చర్యలతో, చెరువులు, కుంటలు, ధ్వసం చేయుటకు పూనుకొనుట, ఒకవైపు రైతాంగాన్ని, ఇంకొకవైపు చెరువుల కుంటలపై ఆధారపడే మత్స్యకారులను (గంగపుత్రులు ముదిరాజ్) తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని చెప్పకతప్పదని లేఖ లో తెలిపారు జిల్లా కలెక్టర్ తక్షణమే, ఇట్టి చట్ట వ్యతిరేకమైన చర్యలకు, పాల్పడుతున్న అసాంఘిక శక్తులను అరికట్టే విధంగా, ఇటువంటి చర్యలు ఎక్కడ కూడా పునరావృతం కాకుండ, రెవిన్యూ శాఖ ఇరిగేషన్ శాఖ పోలీస్ శాఖ చే జేసీబీ.తో బండ్ బ్రీచ్ కు ప్రయత్నం చేస్తున్నటువంటి వారిపై తగు చర్యలు చేపట్టుతు నాగులకుంట యథాస్థాయిలో బండ్ రిస్టోర్ చేయటంతోపాటు నీటి నిలువకు తగు చర్యలు చేపట్టగలరని జిల్లా కలెక్టర్ కు లేఖ లో తెలిపారు

# లేబర్ కోడ్స్ రద్దుకై కదం తొక్కిన కార్మిక లోకం

మంథని రూరల్ ప్రభాతవార్త:




దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యోగ కార్మికులు కదం తొక్కారు మంథని మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీ ప్రదర్శనతో తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజాస్వామికంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఆసరగ ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తొలగించడం చాలా అన్యాయమని అన్నారు జి రాంజీ పథకాన్ని రద్దుచేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు అలాగే 2025 విద్యుత్ సవరణ బిల్లును రైతు చట్టాలను ఉపసంహరించుకోవాలని అన్నారు అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులకు పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలని హాస్పిటల్ కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వేతనాలు పెంచి నెల నెల నేరుగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్ సీఐటీయూ నాయకులు మల్లేష్ చందు గట్టయ్య భాగ్య పోచమ్మ సుగుణ సుజాత భాగ్య రజిత శ్రావణ్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ముందురోజే క్యాంపు రాజకీయాలు

## హైదరాబాద్ బాట పట్టిన బీఆర్ఎస్ అభ్యర్థులు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం నగర పాలక సంస్థ ఓట్ల లెక్కింపు ముందురోజే రాజకీయ వాతావరణం హీటెక్కింది. కౌంటింగ్ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు 'క్యాంపు రాజకీయాలకు' సిద్ధమయ్యారు. గురువారం రాత్రి గోదావరిఖని జీడీకే మార్కండేయ కాలనీ పరిధిలోని శ్రీలక్ష్మి గార్డెన్ వద్దకు ఒక్కొక్కరుగా చేరుకున్నారు.మహిళా అభ్యర్థులు కుటుంబ సభ్యులతో కలిసి రావడం గమనార్హం. పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులతో స్వల్ప చర్చలు జరిపిన అనంతరం అభ్యర్థులను ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించే ఏర్పాట్లు చేసినట్లు సమాచారం.

### మాజీ ఎంఎల్ఏ చందర్ సారథ్యంలో ఏర్పాట్లు

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పర్యవేక్షణలో రెండు ప్రైవేటు బస్సులు సిద్ధం చేశారు. రాత్రి వేళల్లోనే అభ్యర్థులను హైదరాబాద్‌కు తరలించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కౌంటింగ్ అనంతరం ఫలితాల దృష్ట్యా అవసరమైన వ్యూహరచన కోసం ఈ చర్యలు చేపట్టినట్లు భావిస్తున్నారు.

### జాగ్రత్త చర్యలేనా?

ఎన్నికల ఫలితాల అనంతరం ఏర్పడే రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులను ఒకేచోట ఉంచాలనే ఉద్దేశంతోనే క్యాంపు రాజకీయాలకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. మెజారిటీ స్పష్టంగా రాకపోతే ఏర్పడే పరిస్థితులకు ముందస్తు వ్యూహంగా ఈ చర్యలు తీసుకున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.కౌంటింగ్ ప్రారంభానికి ముందురోజే అభ్యర్థుల తరలింపు చర్చనీయాంశమైంది. ఇతర పార్టీలలోనూ ఇలాంటి చర్యలు ఉంటాయా అన్నదానిపై ఆసక్తి నెలకొంది. రేపటి ఫలితాలతో రామగుండం బల్దియా పాలనపై స్పష్టత రానుంది.

# కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్

వరంగల్ సిటి ఫిబ్రవరి12 ప్రభాతవార్త

కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల కార్మికులు, కర్షకులు,వ్యవసాయ కార్మికులు నష్టపోతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి చౌరస్తా వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ర్యాలీలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను రక్షించుకుందామని, హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను టీడబ్ల్యూజేఎఫ్ వ్యతిరేకిస్తున్నదని స్పష్టం చేశారు. కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న మోదీ సర్కారు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేసేవరకు జాతీయ కార్మిక సంఘాలతో ఐక్యంగా పోరాటం కొనసాగుతుందన్నారు. రద్దయిన 29 చట్టాల్లో జర్నలిస్టులకు సంబంధించి రెండు చట్టాలు కూడా ఉన్నాయని తెలిపారు. జర్నలిస్టుల కనీస వేతనాలకు సంబంధించి గురుబక్ష్ మతీజియా వేజ్ బోర్డు సిఫారసులను కేంద్రంఅమలుచేయడం లేదని ఆరోపించారు.ఉన్న చట్టాన్ని కోడ్ లుగా మార్చి పాత్రికేయరంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు.కార్యక్రమం లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్,జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈర్ల సురేందర్, మచ్చిక వెంకటేశ్వర్లు,

# గాయత్రి డిగ్రీ కళాశాలలో టాస్క్ మహేంద్ర ప్రైడ్ క్లాస్‌రూమ్ శిక్షణ ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:




స్థానిక గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), మహేంద్ర ప్రైడ్ క్లాస్‌రూమ్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ శిక్షణా తరగతులు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, పెద్దపల్లి టాస్క్ రీజనల్ ఇన్చార్జ్ డాక్టర్ కౌసల్య, టాస్క్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ భవాని హాజరయ్యారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, తమ కళాశాల విద్యార్థులకు కేవలం డిగ్రీ విద్యనే కాకుండా, వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి ప్రతి ఏటా టాస్క్ ప్రోగ్రామ్‌లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కేవలం ఇంజనీరింగ్ విద్యార్థులకు మాత్రమే వస్తాయనేది ఒక అపోహ అని, సరైన నైపుణ్యాలు ఉంటే డిగ్రీ చదివిన గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా అద్భుతాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. తమ కళాశాల విద్యార్థులు ఎంతోమంది ఇప్పటికే ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీలలో ఉద్యోగాలు పొంది రాణిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.అనంతరం టాస్క్ రీజినల్ ఇంచార్జ్ డాక్టర్ పి. కౌసల్య మాట్లాడుతూ, విద్యార్థులు తప్పనిసరిగా టాస్క్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. చిన్న కళాశాలల్లో చదువుతూనే సరైన కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్, రీజనింగ్ మరియు ఇంటర్వ్యూ మెళకువలు నేర్చుకోవడం ద్వారా ఉత్తమ ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని ఆమె వివరించారు. శిక్షణా తరగతుల్లో భాగంగా ట్రైనర్ భవాని విద్యార్థులకు ఐ యామ్ యూనిక్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఫర్ కెరీర్ మరియు ఆర్ట్ ఆఫ్ స్పీకింగ్ వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే. రవీందర్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కే. కుమార్, అధ్యాపకులు ఎం.ఏ. సమద్, శారద తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

నేడు నిర్వహించనున్న పురపాలక సంస్థల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని డా బీఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలోని మిని ఫంక్షన్ హాలులో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్ వైజర్లకు ప్రత్యేక శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్లలెక్కింపు కేంద్రంలో అనుసరించాల్సి న నియమావళి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, టేబుల్‌వైజ్ కౌంటింగ్ విధానం, బాలెట్ పేపర్ల వేరు చేయుట, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విధానం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగాజిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తయ్యే సరికి ఫలితాలను సమగ్రంగా నమోదు చేసి, సంబంధిత అభ్యర్థుల ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని, తదుపరి పరిశీలకుల అనుమతితో విజేతలను ప్రకటించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. లెక్కింపు కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు. గుర్తింపు కార్డు కలిగిన వ్యక్తులకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. సిబ్బంది ఉదయం 7 గంటల వరకు లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, అనుమతి పొందిన వ్యక్తులకే ప్రవేశం కల్పించబడుతుందని స్పష్టం చేశారు.లెక్కింపు సిబ్బంది సమయానికి కేంద్రాలకు హాజరై తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఎలాంటి.పొరపాటుకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ శిక్షణ సమావేశంలో ఎస్పి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నం రాఘవేంద్రరెడ్డికి మంత్రి సీతక్క నివాళులు

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:

మండలంలోని రెడ్యాల గ్రామంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, బిగ్‌టీవీ న్యూస్ చానల్ చైర్మన్ వెన్నం విజయ్‌కాంత్‌రెడ్డిల తండ్రి రాఘవేంద్ర రెడ్డి మరణించడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క రాఘవేంద్రరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.




# వైస్ చైర్మన్ పదవిని మాలలకు ఇవ్వాలి

**మాల సంఘాల జేఏసీ జనరల్ సెక్రెటరీ బిట్లుగు కార్తీక్**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్టుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని మాల లకు ఇవ్వాలని మెట్టుపల్లి మాల సంఘాల జేఏసీ నాయకులు జనరల్ సెక్రెటరీ బిట్లకు కార్తీక్ డిమాండ్ చేశారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బాగా 13వ వార్డు 16వ వార్డు నాలుగో వార్డ్ ఎస్సీలకు కేటా యించడం జరిగిందని మాల సామాజిక వర్గానికి వైస్ చైర్మన్ పదవిని ఇవ్వాలని అన్నారు. మెట్పల్లి మున్సిపాలిటీని కొమిరెడ్డి రాములు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏర్పాటు చేయడం జరిగిందని ఆ ఏర్పాటు కొరకు మాల సంఘాలు ఆనాటి మెట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు కు మునిసిపాలిటీని ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారని మున్సిపాలిటీ ఏర్పాటులో మాల సంఘాలు ఎంతో కృషి చేశాయని కాబట్టి అప్పటినుండి ఇప్పటివరకు మాలలకు మెట్టుపల్లి మున్సిపాలిటీలో అన్యాయం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీ ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించిన మాలలకు అన్యాయం జరగకూడదు అని దాని కొరకు మేము కలిసికట్టుగా మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన మాలలకు మునిసిపల్ వైస్ చైర్మన్ ఇవ్వాలని విమాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని మాల సంఘాల జేఏసీ జనరల్ సెక్రెటరీ బిట్లు కార్తీక్ అన్నారు, సుమారు గా మాలలు మెట్ పల్లి పట్టణం లో సుమారు 5200 మంది ఓటర్లు ఉంటారు అని ఆనాడు ఇందిరానగర్ లోని మూడు మాల సంఘాలు అంబేద్కర్ నగర్లోని మాల సంఘం ఆదర్శనగర్లోని మాల సంఘం రేగుంట మాల సంఘం ఆర్య పేట మాల సంఘం వెంకట్రావుపేట మాల సంఘం వారందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి మెట్టుపల్లి మునిసిపాలిటీ వైస్ చైర్మన్ గా ఎస్సీ మాల కే కేటాయించాలని తీర్మానం చేశామని మాల సంఘాల జేఏసీ జనరల్ సెక్రెటరీ బిట్లు కార్తీక్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు కారం నరేష్, గుమ్మడి విక్రమ్, కారం కిషోర్, బక్కూరి మధు, మూగల శేఖర్ ,కరికె చిన్న గంగారం, దొంగేరీ నరేష్, రాసమొల్ల సురేష్ , కావలి బాలకిషన్, మేకల వెంకటి మేకల రాజేష్, బూరం సంజీవ్ ,సురేష్, మేకల ఉపేందర్ ,భూరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులను బెదిరిస్తున్నారని ఎస్.పి కి పిర్యాదు

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** కోరుట్ల,మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో ఎన్నికల ఫలితాల వెల్లడి నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దిగజారిన రాజ కీయాలకు పాల్పడుతూ,బెదిరింపులకు పాల్పడుతున్నారని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ కు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో కలిసి పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు ఫోన్ కాల్స్ చేసి,కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నారని, అలా చేరకపోతే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని బెదిరించడం అత్యంత దురదృష్టకరమని, వీరి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారు. ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవించాల్సిన కాంగ్రెస్ నాయకులు,అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని,అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని, ఇలాంటి బెదిరింపులు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని తెలిపారు.బీఆర్ఎస్ అభ్యర్థులు ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రజల మద్దతుతో నిలబడతారని,ఈనేపథ్యంలో కోరుట్ల,మెట్ పల్లి పట్టణాల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులకు తక్షణమే అదనపు పోలీసు భద్రత కల్పించాలని జిల్లా ఎస్పీ ని అధికారికంగా కోరినట్లు పేర్కొన్నారు. అలాగే బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేసారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం,శాంతి భద్రతలు నిలబెట్టేందుకు పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలని,ప్రజల తీర్పును వక్రీకరించే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

## మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి మూల స్తంభం

**కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్.**



**మల్లాపూర్,ప్రభాతవార్త:** మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి మూల స్తంభం అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని రాఘవపేట్ గ్రామంలో ఈజీఎస్ నిధులు రూపాయలు రూ.30 లక్షలతో నిర్మించబోయే మూడు మహిళా సంఘాల భవనాలకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ గురువారం రోజున భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. మహిళ సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి గ్రామీణ మహిళలకు సమావేశాలు,శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం గ్రామంలో పెద్దమ్మతల్లి దర్శనం చేసుకొని,ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.గ్రామ ప్రజలతో కలిసి జాతర వేడుకల్లో పాల్గొని ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శ్రీనివాస్,ఎంపీడీవో అల్వాల శ్రీకాంత్, ఏపిఎం విమోచన ఏపీఎం విమోచన,ఏఈ రాగసుధ,సీసీలు సిరిపురం లక్ష్మీ,సంతోష్, నాయకులు లక్ష్మీ నరసయ్య, దేవత్ వెంకటి,రవి యాదవ్, మల్లయ్య,రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి లో దేశవ్యాప్త సమ్మెలో.. అంగన్వాడీ టీచర్స్ ర్యాలీ.

**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :**



అంగన్వాడీ టీచర్స్ హెల్పర్ సమస్యల పరిష్కారం కోసం ర్యాలీ దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయుసి రాష్ట్ర అధ్యక్షురాలు సాయి ఈశ్వరి ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో జిల్లా వ్యాప్త అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ తమ సమస్యల గురించి సమావేశమై బస్సు డిపో నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు పారిశ్రామిక వివాదాల చట్టం 1947 లోని సెక్షన్ 22 లోని ఉప సెక్షన్ నిబంధన ప్రకారం సమ్మె నోటీసులు ఇస్తున్నామని తెలిపారు అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు ప్రభుత్వ టీచర్లుగా గుర్తించాలని తమకు కనీస వేతనం 26,000 చెల్లించాలని అలాగే పదవి విరమణ పొందిన అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని కోరారు. పెరిగిన ధరలు అనుకూలంగా పెంచాలని డిమాండ్ చేశారు. అర్హులైన అంగన్వాడీ టీచర్లకు సూపర్వైజర్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. గతంలో నిర్వహించిన 24 రోజుల సమ్మె కాలం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరితోపాటు మధ్యాహ్న భోజనం గ్రామపంచాయతీ మున్సిపల్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే విరమించుకోవాలి

**లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.. సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమ్మె .. తాహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన... . సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి**



**గోవిందరావుపేట, ప్రభాతవార్త.** కార్మిక ప్రజావ్యతిరేక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిఐటియు ములుగు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు గోవిందరావుపేట మండల కేంద్రంలో సిఐటియు మండల అధ్యక్షుడు జిట్టబోయిన రమేష్ అధ్యక్షతన ఆశ ,అంగన్వాడి,గ్రామపంచాయతీ, బిల్డింగ్ వర్కర్స్ ,హమాలి, రైతు, వ్యవసాయ కార్మికులు సంయుక్తంగా తాసిల్దార్ కార్యాలయం ముందు భారీ నిరసన తెలిపారు.ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ సృజన్ కుమార్ కు వినతి పత్రం అందించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక హక్కుల్ని కాల రాసిందని ఆయన ఆరోపించారు. రోజుకు 178 రూపాయలతో కార్మికుడు కనీస వేతనంగా నిర్ణయించడం ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానానికి నిదర్శనమని ఆయన విమర్శించారు.. మంత్రులు ఎమ్మెల్యేలు లక్షలాది రూపాయల వేతనం తీసుకుంటూ కార్మికుడికి కనీస వేతన చట్టం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. కార్పొరేట్ సంస్థలకు యజమాన్యాలకు కొమ్ముకాస్తూ కార్మికులకు సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకునే హక్కు లేదని చట్టం చేయడం ప్రభుత్వ దివాలా కోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు హక్కులను తొలగిస్తే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు . కార్మిక వర్గం కన్నెర్ర చేస్తే ప్రభుత్వం పతనం కావడం ఖాయమని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా వ్యవసాయ కూలీల ఉపాధిని దెబ్బతీయడం కోసం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారని ఎల్ఐసి లోకి 100 విదేశీ పెట్టుబడులను ఆహ్వానించి దేశ ఆర్థిక వ్యవస్థకి తీరని నష్టం చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సవరణ చట్టం తీసుకువచ్చి కార్పొరేట్లకు విద్యుత్ రంగాన్ని అప్పగించి డిజిటల్ మీటర్లు పెట్టి వినియోగదారులపై భారం మోపడం కోసం కుట్ర జరుగుతుందని అన్నారు. విత్తన చట్టం రైతు వ్యతిరేక చట్టాలు ఇప్పటికైనా ప్రజలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గమనించాలని అన్ని వర్గాల ప్రజల ఐక్యమై పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోదిల చిట్టి బాబు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ , కొట్టె కృష్ణారావు మహిళా సంఘం మండల నాయకురాలు రాజేశ్వరి,సువర్ణ ,సిఐటియు మండల కమిటీ నాయకులు పద్మారాణి,ఎస్ భాగ్యమ్మ,సిహెచ్ అరుంధతి, సిహెచ్ దీప,ఏ ధనలక్ష్మి.,సిహెచ్ ప ద్మబత్తుల రమణమ్మ, సుభద్ర,గరుగు ఐలయ్య,దుస్సా సతీష్, నూకల కృష్ణ,గరుగు అయిలయ్య, సమ్మ క్కదేలు, తహరుద్దీన్,అబ్బాస్, రైతు సంఘం మండల కమిటీ నాయకులు గుండు రామస్వామి,కాప కోటేశ్వరరావు, గోపిశెట్టి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడే మున్సిపల్ ఎన్నికల ఫలితాలు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నేడు జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా ములుగు మున్సిపల్ పరిధిలోని డిగ్రీ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ మున్సిపాలిటీకి సంబంధించి 20 వార్డులకు గాను 07 టేబుల్స్ ఏర్పాటు చేసి 3 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :




సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణంలోని సినారె కళామందిర్ లో పూర్తి ఏర్పాట్లు చేశారు. జరిగిన ఎన్నికలలో మొత్తం 63566 ఓట్లు పోలయ్యాయి, అందులో పురుషులు 30482, మహిళలు 33709, అదర్స్ 5 ఓట్లు పోలయ్యాయి. సినారె కళామందిర్ లో 39 టేబుల్స్ ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఏర్పాటు చేశారు .

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నర్మా ల, కోళ్ల మద్ది గ్రామంలో గురువారం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కలెక్షన్లు పంపిణీ చేశారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ లు రాజబోయిన అర్చన, ఎడబోయిన దిలీప్ కుమార్ చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఆడపడుచుల కళ్ళలో వెలుగులు నింపడమే లక్ష్య ంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మంజూరైన పలువురు లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలువ పనులను పూర్తి చేయాలి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని పెద్ద లింగాపూర్ గ్రామంలో రంగనాయక సాగర్ 11/6 కాలువ అసంపూర్తి పనులను పూర్తి చేయాలని బీజేపీ అధ్యక్షులు అనిల్ డిమాండ్ చేశారు.గ్రామములో రైతులు చేపట్టిన మూడవ రోజు రిలే నిరాహార దీక్షకుగురువారం ఆయన మద్దతు తెలిపారు.కాలువ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోరైతులు కరికె నవీన్,గాదె మధుసూదన్,పయ్యావుల బాలయ్య,పలుమారు రవి,రాజిరెడ్డి,ఎల్లం, శ్రీనివాస్,మల్లేశం, నాయకులు దుద్దెడ రాజు,శ్రీహరి,మారవేణి రాజు,తుమ్మలపల్లి కమలాకర్ రావు,దాసరి యాదగిరి, బర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ కు గౌడ సంఘం సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని అనంతారం గ్రామ సర్పంచ్ ఒళ్లాల రజిత వెంకటేశముతో పాటు వార్డు సభ్యులను గౌడ సంఘం అధ్యక్షుడు వొల్లాల అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలోగౌడ సంఘ సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. శాలువతో సత్కరించారు.సర్పంచ్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలోగౌడ సంఘ సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.



## పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న బిజెపినాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

ఫిబ్రవరి 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



: దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12న నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు విశాల స్పందన లభించింది. కార్మికుల హక్కులను బలహీనపరుస్తున్న నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణం రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, ఏఐసిటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రావు లు డిమాండ్ చేసారు.దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, ఏఐసిటియు, ఐఎఫ్టియు టీఎంఆర్పిఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి వేలాదిమంది కార్మికులు కలెక్టరేట్ వరకు కార్మిక మహా ప్రదర్శనను నిర్వహించారు.. బిజెపి, నరేంద్ర మోడీ వ్యతిరేక నినాదాలతో ర్యాలీ, ధర్న కలెక్టరేట్ దద్దరిల్లింది,ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి, రాగుల రమేష్, ఎం.ఎస్.రావు లు మాట్లాడుతూలేబర్ కోడ్స్ అమలు ద్వారా ఉద్యోగ భద్రత తగ్గించడం, ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్‌ను ప్రోత్సహించడం, కాంట్రాక్ట్ విధానాన్ని విస్తరించడం, సమ్మె హక్కును పరిమితం చేయడం, యాజమాన్యానికి అధిక అధికారాలు ఇవ్వడం వంటి చర్యలు కార్మికుల జీవన భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కూర వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి. ఉప్పలయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి మంద భద్రయ్య, కూతురు ఇంద్రారెడ్డి, ఓదయ్య, ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, సహాయ కార్యదర్శి మాస్ సావిత్రి, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి, ఐద్వా జిల్లా కార్యదర్శి దీప, బరుపట్ల మహేష్, బి సంపత్, కే రమాదేవి, కే జోష్ణ, సిహెచ్ రాజేశ్వరి, యాకూబీ, లతోపాటు వేలాదిమంది కార్మికులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు నారాయణగిరి విద్యార్థులు ఎంపిక

ధర్మసాగర్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త):

ఈ నెల 9, 10 తేదీలలో హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ధర్మసాగర్ మండలం జెడ్‌పిహెచ్‌ఎస్ నారాయణగిరి విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జూడో పోటీలలో ఏ. అన్వేష్, జి. మల్లేశ్వర్, సి.హెచ్. శరవన్, కె. ఆర్యన్ వర్మ, కె. సుమంత్, జి. శ్రీరామ్‌లు ఉత్తమ ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి రామ్ ధన్, గ్రామ సర్పంచ్ పుట్ట రేణుక విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లే విద్యార్థులకు రవాణా ఖర్చులు అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీపీసీ చైర్మన్ కనక లక్ష్మి ్మ, ఫిజికల్ డైరెక్టర్ ఎం. సురేష్, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ సాఫ్ట్బాల్ క్రీడాకారుడు దేవర కార్తీక్‌కు ఘన సన్మానం

ధర్మసాగర్ ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త ):

ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి దేవర కార్తీక్ ఇటీవల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్పూర్‌లో నిర్వహించిన జాతీయ సాఫ్ట్బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి విశేష ప్రతిభ కనబరిచాడు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎఫ్‌బి హెచ్‌హెచ్‌ఎస్ ఎన్జీవో సంస్థ తరఫున చంద్రశేఖర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం విద్యార్థి కార్తీక్‌కు ఆర్థిక సహాయం అందజేసింది. ఈ సహాయాన్ని మనీష్ గోరె సమర్పించారుపాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త


## మున్సిపల్ పై బిఆర్ఎస్ జండా ఎగురవేస్తాం



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: సిరిసిల్ల మున్సిపల్ పై బిఆర్ఎస్ గులాబీ జెండా ఎగురుతుందని జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు . గురువారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం కోసం పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ దిశ నిర్దేశతో ప్రతి కార్యకర్త నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. అధికార పార్టీ కి ఓట్లు వేయకపోతే వస్త్ర పరిశ్రమకు ఉత్పత్తి నిలిచిపోతుందని బకాయిలు చెల్లించమని బెదిరింపులు గురిచేసిన ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు . పట్టణ ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని తెలిపారు. పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, నాయకులు గూడూరి ప్రవీణ్, మ్యాన రవి, చీటీ నర్సింగరావు, రవి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ గురువారం పూర్తి చేశారు.జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హామీ నేరవేర్చిన సర్పంచ్

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని ఓబులాపూర్ సర్పంచ్ వికృతి స్నేహ లక్ష్మా రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్నారు.గత కొంత కాలంగా గ్రామ ప్రజలు రవాణకు ఇబ్బంది పడుతున్న బాధలను అర్థం చేసుకొని గ్రామము నుండి చీర్లవంచ రోడ్డు వరకు పెద్ద గుంతలుగా ఉన్న మట్టి రోడ్డును ట్రాక్టర్ జెసిబి ల సాయముతో గురువారం చదును చేయించారు.ఒక్క రోజే సుమారు 150 ట్రిప్పుల మొరం గుంతలోవేయించి చదును చేయించారు.నిత్యం సిరిసిల్ల మరియు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే వారి కోసం తాత్కాలిక పరిష్కారం చూపడం జరుగుతుందని, త్వరలోనే శాశ్వత పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని సర్పంచ్ పేర్కొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం

**-450 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు భద్రతాపరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు మొత్తం 450 మంది పోలీసు అధికారుల మరియు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా స్థానిక బి ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్లో ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి పోలీస్ అధికారులు సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. కౌంటింగ్ రోజున చేపట్టాల్సిన భద్రతా చర్యలు, విధుల పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ప్రణాళిక, క్రమశిక్షణతో పనిచేయడం వల్ల పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికలలో అత్యంత కీలకమైన దశ కావడంతో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కౌంటింగ్ హాల్ లోకి ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డులు కలిగిన సిబ్బంది, అభ్యర్థులు, వారి



ఏజెంట్లను మాత్రమే అనుమతించాలని స్పష్టం చేశారు. ఎలాంటి అనుమతి లేని వ్యక్తులను కౌంటింగ్ హాల్ లోకి అనుమతించకూడదని అన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు వెంకటరమణ, రఘు చందర్, సి.ఐ లు, ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గోదావరి వరకు మట్టి రోడ్డుతో రవాణ సౌకర్యం

**-స్నానమాచరించడానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**

**-కమ్మునూర్ గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్**

బీర్‌పూర్ ప్రభాతవార్త:


జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని కమ్మునూర్ గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రజల సౌకర్యాలు తీరుస్తూ నిరంతరం ప్రజాసేవలో ఉంటు ప్రజల చేత మన్ననలు పొందుతున్నారు. మహాశివరాత్రి సందర్భంగా కమ్మునూర్ గ్రామానికి ఆనుకొని ఉన్న గోదావరి తీరానికి బీర్పూర్ మండలం నుండి కాకుండా ఇతర ప్రాంతాల నుండి భక్తులు స్నానం ఆచరించడానికి తండోపతండాలుగా తరలివస్తారు. వారి సౌకర్యార్థం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గోదావరి సీసీ రోడ్డు నుండి గోదావరి తీరం లోపలి వరకు మట్టి పోయించి ఏర్పాటు రవాణ సౌకర్యం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గోదావరి తీరాన ఉన్న గ్రామానికి నిత్యం వేలాదిమంది స్నానమాచరించడానికి వస్తారని ఎటువంటి ఇబ్బందులు కలగవద్దని కమ్మునర్ గ్రామ ప్రజలకు సౌకర్యార్థం చుట్టుప్రక్కల ప్రాంతాల భక్తుల సౌకర్యార్థం మంచి రవణ



సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్న వెంటనే స్పందిస్తూ తన గ్రామ సమస్య కాకుండా మండల గ్రామ ప్రజల సౌకర్యార్థం ఏర్పాట్లు చేస్తున్న గ్రామ సర్పంచ్ శ్రీనివాసు ను మండల ప్రజలు భక్తులు అభినందనలతో ముంచేత్తారు. ఈ కార్యక్రమము లో ఉప సర్పంచ్ తరాల్ల మల్లేశం, వార్డు మెంబర్ లు బందేల ప్రవలిక గంగాధర్, బందెల లక్షి ్మ రాజేశం, తాటి సుజాత నారాయణ, బందేల కిషోర్, బందేల వెంకటేష్, బందేల సుమలత నారాయణ, పుదారీ ప్రవీణ్ మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

కొడిమ్యాల, ప్రభాతవార్త:




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ (కరీంనగర్) సహకారంతో గురువారం రోజున ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగరాజు (ఎంబిబిఎస్, డిఎన్బి) కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్‌గా పాల్గొని గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరానికి పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై రక్తపరీక్షలు, బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచనలు, సలహాలు పొందారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా జీవించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ సంజయ్, ఫీల్డ్ ఆఫీసర్ గజానన్, ఏపీఎం మల్లేశం, యుబిఐ గోల్డ్ అప్రైజర్ ముమ్మడి స్వామి, బ్యాంకు సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజెషన్ ప్రక్రియ గురువారం పూర్తి చేశారు. జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

# సార్వత్రిక సమ్మెకు పెన్షనర్ల సంఘీభావం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



2004 సెప్టెంబర్ 1 నుంచి ప్రవేశపెట్టిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పాత పెన్షన్ అమలు కోసం ఉద్యోగ, పెన్షనర్ల పోరాటం ఆగద న్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరి శెట్టి విశ్వనాతం, పూసాల అశోక్ రావు, వెల్మల ప్రకాష్ రావు, ఎం. డి. యాకూబు, నాయిని సంజీవ రావు, విఠల్, గంగాధర్ పబ్బా శివానందం,, కరుణ, విజయలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్‌కు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగుల నిరసన

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్ 2025 కు వ్యతిరేకంగా మరియు కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని జాతీయ విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి( ఎన్సీసీ ఓఈఈఈ) పిలుపు మేరకు టీజీపేజేఏసీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా విద్యుత్ కార్యాలయం ఆవరణలో భోజనం విరామ సమయమున విద్యుత్ ఉద్యోగులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన లో భాగంగా జేయేసి నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వెంటనే నిలిపి వేయాలని, ప్రైవేటీకరణ తొ ఇప్పుడు ఉన్న ఉద్యోగులకు తీవ్రమయిన అన్యాయం జరగడమే కాకుండ నిరుద్యోగులకి ప్రభుత్వ కొలువులు రావని చెప్పారు, అలాగే రైతులకి, సామాన్య ప్రజలకి విద్యుత్ చార్జీలు ప్రతి సంవత్సరం ఏప్రిల్ లో పెరుగుతాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అన్ని సబ్సిడీలను క్రమ క్రమంగా ఎత్తి వేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 150 సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలని రద్దు చేసి కోరలు తీసిన 4 చట్టాలను అమలు చేసిందని దీనివల్ల కార్మికులకి తీరని అన్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ నూతన కార్మిక వ్యతిరేక చట్టాలద్వారా కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని, పనిభారం తీవ్రంగా పెరుగుతుందని కార్మికుల సమస్యల పట్ల సంఘాలు గళమెత్తే అవకాశం కోల్పోతామని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసేంతవరకు వరకు మా నిరసనలు ఆగవని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో సుదర్శనం ఎస్ ఈ, డి ఈ లు అంజయ్య, గంగారాం, మదసూదన్, గోపి కృష్ణ, ఎస్ ఏ ఓ శ్రీనివాస్, జేయేసి నాయకులు చేరాలు, ఆర్మల్లా ప్రసాద్, రాంజీ, వరుణ్, జవహర్లాల్ నాయక్, సతీష్, ప్రవీణ్, ఆంజనేయులు, రహీమ్, అశోక్ రెడ్డి, భూమయ్య, అభీద్, అజీద్ పలు సంఘాల నాయకులు విద్యుత్ ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### ప్రతి గర్భిణీకి టీఫా తప్పనిసరి

### మాతా శిశు కేంద్రంలో మరిన్ని పడకలుకలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ హెల్త్,ప్రభాతవార్త:

సాధారణ ప్రసవాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తప్పనిసరి అయితేనే సిజేరియన్ చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి వైద్య బృందానికి సూచించారు. కరీంనగర్ మాత శిశు సంరక్షణ కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. గర్భిణీలు, పిల్లల వార్డును సందర్శించి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇక్కడి సమావేశ మందిరంలో గైనకాలజిస్టులు, అనస్తీసియా, పిల్లల వైద్యులు, రేడియాలజిస్టులు తదితరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎక్కువ సంఖ్యలో సాధారణ ప్రసవాలు జరగడం విశేషమన్నారు. ఆదిలాబాద్ తర్వాత జిల్లాలోని పిహెచ్సిల్లో ప్రసవాల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు. అదేవిధంగా మాత శిశు సంరక్షణ కేంద్రంలో డెలివరీల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు. అయితే సాధ్యమైన మేర సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గర్భిణికి ముందు నుంచే సాధారణ ప్రసవం ఆవశ్యకతను ఏఎన్ఎం, ఆశా వర్కర్ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. శుక్రవారం సభలకు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది హాజరై సాధారణ ప్రసవం ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి గర్భిణీకి టీఫా స్కాన్ తప్పనిసరి అని తెలిపారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మరొక టీఫా మిషన్ తెప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మాతా శిశు కేంద్రంలో అవసరమైన వైద్య పరికరాల జాబితా సమర్పించాలని, వాటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మరిన్ని పడకలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆర్ఎంవో నవీనా, ప్రోగ్రాం అధికారి సనా, వివిధ విభాగాలకు చెందిన వైద్యాధికారులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని తిమ్మాపూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన...

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని సీ ఐ టీ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్ డిమాండ్ చేశారు.కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రచారం చేసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా సీ ఐ టీ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్,ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలో హరిత బయో ప్రొడక్ట్స్ కంపెనీ,రైస్ మిల్లు,ఆశ ,అంగన్వాడీ,భవన నిర్మాణం,హమాలి ,గ్రామ పంచాయతీ వర్కర్స్ తదితరులు సమ్మె లో పాల్గొని విజయవంతం చేశారు.సమరశీల పోరాటాలతోనే కార్మిక హక్కులు సాధించారు.ఇది చరిత్ర నిరూపించిన సత్యం.మోదీ ప్రభుత్వం కార్మికులను యాజమాన్యాలకు కట్టు బానిసలుగా పడి ఉండేలా చట్టాలను సవరించింది.గతంలో ఎన్నో త్యాగాల ద్వారా సాధించిన చట్టాలను పాతరేసింది. లేబర్ కోడ్స్ ద్వారా యాజమాన్యాల బొక్కసాలు నింపించేందుకు శాసనాలు చేసింది.మోదీ తాను కార్పొరేట్ సేవకుడిని తప్ప కార్మికుల పక్షపాతి కాదని ఈ లేబర్ కోడ్స్ తెచ్చాడు.ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా ఉద్యమం కొనసాగుతుంది.ఈ పోరాటాల కొనసాగింపే నేటి అఖిల భారత సమ్మె.లేబర్ కోడ్స్ రద్దు చేసేవరకు ఐక్య ఉద్యమాలు నిరంతరం కొనసాగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీ ఐ టీ యూ జిల్లా ఉపాధ్యక్షులు మడిపెల్లి మహేందర్,జిల్లా కమిటీ సభ్యులు రాగుల తిరుపతి,చల్ల లక్ష్మణ్,మండల కన్వీనర్ గుమ్మడి మహేందర్,ఏ ఐ టీ యూ సీ మండల నాయకులు ఎలవేని శ్రీనివాస్ , అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు దులికంటి రజిత,ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నాయిని రజిత,ప్రధాన కార్యదర్శి బూడిద రజిత,రైస్ మిల్లు ఆపరేటర్స్ యూనియన్ మండల అధ్యక్షులు చంద్రమోళి,అయులయ్య,భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కన్నం లక్ష్మణ్,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కీసర రాములు, పరమేష్, తిరుపతి పాల్గొన్నారు



# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చెయ్యాలి

### చిగురుమామిడి లో సమ్మె విజయవంతం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

దేశ వ్యాప్త సమ్మె లో భాగంగా చిగురుమామిడి మండలం లో సి ఐ టీ యూ,ఎఐటియుసి, బి ఆర్ టియు దేశం లో అన్ని ట్రేడ్ యూనియన్స్, జాతీయ ఫెడరేషన్, ఒక్కరోజు రోజు సమ్మెచేయాలని పిలుపును ఇచ్చాయి. అందులో భాగంగా చిగురుమామిడి మండల కేంద్రంలో నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ర్యాలీ ప్రదర్శన లో మండలం లో అన్ని రంగాల కార్మికులు ఇందులో భాగస్వాములు అయ్యారు. ఆశ, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం, హమాలీ, గ్రామపంచాయతీ కార్మికులు బస్ స్టాండ్ నుంచి తహసీల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ అనంతరం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సి ఐ టీ యూ జిల్లా ఉపాధ్యక్షురాలు మారెళ్ళ శ్రీలత హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని, కార్మికులు 100 సంవత్సరాలు పోరాడి తీసుకొచ్చిన 29 చుట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోర్స్ తీసుకువచ్చారని, అవి కార్మికులకు, రైతులకు, ప్రజలను నష్టం కలిగించే విధంగా ఉన్నాయని, కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా, సమ్మె చేసే హక్కు లేకుండా, పని గంటలు 8 గంటలు కాకుండా పనిగంటలు పెంచుతూ, వేతనాలు అడిగే హక్కు లేకుండా కార్మికులకు తీవ్రంగా నష్టం కలిగించే విధంగా ఉపాధి హామీ చట్టం రద్దు ద్వారా గ్రామీణ పేదల ఉక్కు పాదం మోపే విధంగా వి బి జీ రాం జీ, విద్యుత్ సవరణ , రైతులకు నష్టం కలిగించు విత్తన సవరణ , ఇలా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం. తక్కువ వేతనాలతో ఎక్కువ పనులు చేయించుకునే విధంగా, పని ప్రదేశాలలో ఎటువంటి హక్కులు అడగకుండా చేసి, ప్రతి ఘటన లేకుండా చేయడం,కార్మికులకు, రైతులకు, ప్రజలకు నష్టం కలిగించే, ప్రజలకు ఉపాధి లేకుండా చేసే ఈ లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి. లేకుంటే రాబోయే రోజుల్లో కార్మికులను, రైతులను, ప్రజలను అందరినీ ఐక్యం చేసిపోరాటాలు ఉధృతం చేస్తామని నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసేంతవరకు ఊరుకునేది లేదు అని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ లీడర్ అంగన్వాడి టీచర్స్,బి. విజయ, తిరుమల, పద్మ, ధనలక్ష్మి, వెల్ పర్స్ పద్మ, పావని, ఆశ మండల అధ్యక్షురాలు ఎన్ పద్మ, కార్యదర్శి బోయిన ప్రియాంక, కల్పన, అంజలి, సునీత, సరోజన, శ్వేత, గ్రామ పంచాయతీ వర్కర్స్ సునీత, శాంత సరవ,రాధ, కార్తిక్, వెంకటస్వామి అంకవ్వ తదితరులు పాల్గొన్నారు.






## ఆదర్శ స్కూల్లో వీడ్కోలు హంగామా..

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మండలం లోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు, తొమ్మిదవ తరగతి విద్యార్థులు గురువారం వీడ్కోలు



సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ వనజ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థానం లో ఉండాలని, ఆ విధంగా దృష్టి పెట్టి చదవాలని సూచించారు.అనంతరం విద్యార్థులు చేసిన డాన్స్ లు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి..

మానకొండూర్, ప్రభాతవార్త:

అంగన్వాడీ టీచర్లను, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్య అన్నారు. గురువారం మానకొండూరు మండల కేంద్రంలోని తాహా సిల్దార్ కార్యాలయం ఎదుట మండల అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రచారం చేస్తూ ధర్నా చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నయాబ్ తాహసిల్దార్ భావన కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కొండ్ర అరుణ, నూనె సుజాత, బండ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## నాగంపేట సర్పంచ్ కు సన్మానం

గంభీరావుపేట,ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నాగంపేట సర్పంచ్ మద్దుల రాజిరెడ్డిని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండూరు గాంధీ గురువారం సన్మానించారు. గ్రామంలో జరిగిన శ్రీ భక్త మార్కండేయ షిరిడి సాయిబాబా 23వ వార్షికోత్సవం లో పాల్గొన్న అనంతరం నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని పంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. గ్రామంలో నూతనంగా ఏర్పడిన రెడ్డి సంఘ భవనానికి తన వంతు సహాయంగా ఫ్యాన్లను అందజేస్తామని గాంధీ ఈ సందర్భంగా తెలిపారు. గ్రామాభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎన్నికైన కార్యవర్గము గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్, జమ్మికుంటలో ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

## రెండు చోట్ల కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**జమ్మికుంట/హుజూరాబాద్ ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని హుజూరాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన మున్సిపల్ అభ్యర్థుల ఓట్ల లెక్కింపు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేయగా జమ్మికుంట మున్సిపాలిటీకి సంబంధించి స్థానిక ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్నికల అధికారులు మొహ్మద్ ఆయాజ్, సోయబ్ ఆహ్మేద్‌లు వెల్లడించారు. ఒక్కొక్క మున్సిపాలిటీల్లో 30, 30 వార్డులు ఉండగా మొత్తం 30 టేబుల్స్ ఏర్పాటు చేశారు. ఒక్కొక్క మున్సిపాల్ లెక్కింపు కేంద్రం 90 మంది చొప్పున ఎన్నికల సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఒకటే రౌండులో పూర్తి అవుతాయని అధికారులు వెల్లడించారు. హుజూరాబాద్‌లో పోల్ అయిన ఓట్లు 24,060 ఓట్లు పోల్ కాగా జమ్మికుంటలో 27,498 ఓట్లు పోలాయిన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ రెండు ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద హుజూరాబాద్ ఏసీబీ వాసంశెట్టి మాధవి, సీఐలు కరుణాకర్, పులి వెంకట్, రామకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ, నాలుగు సీఐలతో పాటు మారో 8 మంది సబ్ ఇన్స్పెక్టర్‌లు 200 మంది పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. నిఘా కెమెరాల పర్యవేక్షణలో ఇటు హుజూరాబాద్‌లో, అటు జమ్మికుంటలో ఓట్ల లెక్కింపు కార్యక్రమం వెబ్ క్యాస్టింగ్ లెక్కింపు జరుగుతుందని అధికారులు వెల్లడించారు. రెండు ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ఓట్ల లెక్కింపుకు సంబంధించిన అన్ని విధలైన ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు రెండు మున్సిపాలిటీల కమిషనర్‌లు వెల్లడించారు.

## లెక్కల్లో మునిగి తేలుతున్న అభ్యర్థులు - సర్వత్ర ఉత్కంఠ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలు ఆయా రాజకీయా పార్టీల అధినేతల గుండెల్లో ఉత్కంఠ రేపుతుండగా కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో 20 రోజులుగా జరిగిన మున్సిపల్ పోరు యుద్ధంలో నువ్వ..? నేనా..? అనే విధంగా అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు హోరాహోరీగా తలపడ్డాయి. హుజూరాబాద్‌లోని 30 వార్డులలో జమ్మికుంట మున్సిపాలిటీలోని 30 వార్డులలో పోటీ చేసిన ప్రధాన రాజకీయా పార్టీల అభ్యర్థులు వారి వారి పార్టీల నుండి బీ-ఫామ్‌లు పొందినప్పటికి గెలుపే లక్ష్యంగా రెండు మున్సిపాలిటీల పరిధిలో పోటీ చేసిన అభ్యర్థులు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలతో మమేకమై హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ఒక పార్టీకి ప్రచారం చేసిన ప్రజలు, మధ్యాహ్నం మరో పార్టీ ప్రచారానికి పాల్గొన్నారు. సాయంత్రం మరింత కష్టపడి అదే ప్రజలు మరో రాజకీయా పార్టీ ప్రచారంలో ప్లే కార్డులు పట్టుకుని, పార్టీ గుర్తులు పట్టుకుని, బ్యానర్లు పట్టుకుని, నినాదలు చేస్తూ హోరాహోరీగా ప్రచారం చేశారు. ఆయా రాజకీయా పార్టీల అధినేతలు, కేంద్ర, రాష్ట్రల మంత్రులు రెండు మున్సిపాలిటీల పరిధిలో భారీ ఎత్తున సభలు నిర్వహించి, ప్రచారం చేసినప్పటికీ ఆయా రాజకీయా పార్టీల అభ్యర్థులు పార్టీలకు అతీతంగా ఓటర్లను మచ్చిగా చేసుకోవడానికి, శతవిధల వారిని తోచినంతగా అందజేసి మచ్చిగా చేసుకోవడానికి, ఈ భరోసాతో ప్రధాన రాజకీయా పార్టీల అభ్యర్థులతో పాటు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో పాటు స్వతంత్ర అభ్యర్థులు మేమెం తక్కువ కాదన్న విధంగా ఓటర్లను తోచినంతగా అందజేసి ప్రసన్నం చేసుకున్నారు. బుధవారం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల పోలింగ్ ముగిసిన అనంతరం నుండి హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలోని ప్రధాన రాజకీయా పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం తెల్లకాగితలు ముందట వెసుకొని, వారి అనుచర వర్గాలతో కలిసి కుటుంబల వారీగా, విధుల వారీగా, కులాల వారీగా, పార్టీల వారీగా 36 గంటలుగా లెక్కల్లో మునిగి తెలుతున్నారు. మన పార్టీకి ఎన్ని ఓట్లు వస్తాయి? ప్రత్యర్థులకు మరెన్ని ఓట్లు వస్తాయి? మనం అందజేసిన నగదు, కానుకలు, ఇతరతర ఆహార పదార్థల బస్తాలు, వస్త్రాలు ఏ మేరకు ఓటర్లకు ముట్టాయి. మన ఏదుటివారు ఇంకా ఏమేమి అందజేసారనే లెక్కలపై ఓట్ల అంకెల సంఖ్యల్లో మునిగి తెలుతున్నారు. బయటి ప్రాంతంలో ఉద్యోగలు, వ్యాపారులు చేసేవారికి, చిన్న చిన్న వ్యాపారలు చేసుకోవడానికి బయటికి వెళ్లిన వారికి హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో వారికి ఓటు హక్కు ఉండడంతో వెలాది మందికి గూగుల్ పేలు, ఫోన్ పేలలో నగదును పంపిచారు. ఈ మొత్తం ముట్టినటి వారు అందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. మనకే ఓట్లు వెసారే..? మన ఎదుటి వారికి వేసారా..? అనే లెక్కల్లో ఊహాల లోకంలో నేనంటే నేనె గెలుస్తన్నని, ఒక్కొక్క వార్డుల్లో నాలుగు అభ్యర్థులు గుండె మీద చేయి వేసుకొని గెలుపు నాదంటే నాదే అంటూ.. ఊహాల లోకంలో మునిగి తెలుతున్నారు. మనం ఇచ్చినవి తీసుకుని, మన ఏదుటివారికి ఓటు వేసరాన్న అభ్యర్థులు జీర్ణించుకోలేక పోతున్నారు. శుక్రవారం ఉదయం జరిగే ఓట్ల లెక్కింపు కోసం హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో పోటీ చేసిన అభ్యర్థులు సర్వత్ర ఉత్కంఠ భరితంగా ఊహాల లోకంలో గెలుపు ఊయాలలపై పట్టణలలో ఊరేగుతున్నారు.

# హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో క్యాంపు రాజకీయాలు షురూ...!!!

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో ప్రధాన రాజకీయ పార్టీలు అయిన అధికార కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్, బిజెపి పార్టీల అభ్యర్థులతో పాటు ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు హోరాహోరిగా పోరాడి జాతీయ, ప్రాంతీయలకు కొన్ని చోట్ల ధీటుగా నిలిచాయి. దీనితో రెండు మున్సిపాలిటీ పరిధిలో పలు చోట్ల ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందుతున్నరన్న సర్వే సంస్థల సమాచారంతో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అధిష్టానాలు ఒక్కసారిగా హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో క్యాంపు రాజకీయాల వైపు దృష్టిని మళ్ళీంచాయి. దీనితో గురువారం ప్రధాన రాజకీయ పార్టీలు వారి వారి పార్టీల గుర్తులపై పోటీ చేసిన అభ్యర్థులను పలు రహస్య ప్రదేశాలకు పిలుచుకోని రేపు గెలిచిన, ఓడినా తీరుతెన్నులపై ఆయా రాజకీయ పార్టీల అధినేతలు హుజూరాబాద్‌లో పోటీ చేసినా అభ్యర్థులను హుజూరాబాద్‌కు పిలిపించుకోని దిశా నిర్ధేశం చేశారు. కాగా హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాలలో ఫార్వర్డ్ బ్లాక్, స్వతంత్ర అభ్యర్థులు గెలుస్తారనే బలమైన సమాచారం ఉన్న అభ్యర్థులపై రాజకీయ పార్టీల అభ్యర్థులు ఇప్పటికే సంప్రదింపులు షురూ చేశాయి. ఆ అభ్యర్థులు గెలుపొందింతే వారు పంపిన వ్యక్తుల వెంట ఇన్నోవా కారులో హైదరాబాద్ లోని పలానా చోటికి చేరుకోవాలని, మాటముచ్చట అంతా అక్కడే ఉంటుందని, ఇప్పటికే స్వతంత్రంగా గెలుపొందే అభ్యర్థులకు సమాచారం అందించారు. ప్రధాన రాజకీయ పార్టీలు అయినా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల అధినేతలు గత 36 గంటలుగా లెక్కల్లో మునిగి తేలుతున్నారు. రెండు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తుందని, వారు ధీమాగా చెప్తుతుండగా, లేదు...లేదు... బిఆర్ఎస్ పార్టీ రెండు మున్సిపాలిటీలలో కైవసం చేసుకుంటుందని ఆ పార్టీల నేతలు తెగేసి చెప్తున్నారు. హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాలలోని రాజకీయ విశ్లేషకులు, సర్వే సంస్థలు, మేధావి వర్గాలు సాధారణ ప్రజానీకం ఏ రాజకీయ పార్టీ స్వంతంగా చైర్మన్ పీఠాన్ని దక్కించుకోలేదని, రెండు పట్టణాలలో హంగు ఏర్పడు సూచనలు ఉన్నాయని విశ్లేషకులు తేల్చి చెప్తున్నారు. వారు చెప్పేదే నిజం అయితే రేపు రెండు మున్సిపాలిటీలలో చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలంటే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన అధినేతలు గత 20 రోజులుగా పడ్డ శ్రమ కంటే ఆర్థిక పరమైన ఖర్చుల కంటే మరో రెండు ఇంతలు శ్రమకు ఓర్చుకోని ఆర్థిక భారానికి ఓర్చుకుంటేనే మున్సిపాలిటీ రెండు పీఠాలు స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి రెండు మున్సిపాలిటీల పరిధిలో గడిచినా 20 రోజులలో సుమారు 100 కోట్ల రూపాయల పై చిలుకు ఖర్చు మించిపోయిందని రాజకీయ పరిశీలకులు తేల్చి చెప్తున్నారు. ఇదంతా సక్రమంగానే ఉన్నప్పటికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో వారికి చైర్మన్ పీఠం దక్కకపోతే పార్టీ నుండి జంప్ జీలానీలుగా మారి వేరే పార్టీ కండువా కప్పుకోని చైర్మన్ కావడానికి ప్రయత్నాలు మొదలైన్నట్లు విశ్వసనీయంగా " ప్రభాత వార్త " కు సమాచారం. ఏదిఏమైనప్పటికి శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల లోపే అన్ని రాజకీయ పార్టీల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల నుండి బయటికి రావడానికి బ్యాలెట్ పత్రాలను ఎప్పుడేప్పుడా... అని ఎదురుచేస్తున్నాయి. దీనితో ఉత్కంఠ వీడనుంది.

## కార్మిక వ్యతిరేక నిర్ణయాలతో ఉద్యోగుల ఒకరోజు సమ్మె

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల, కార్మికుల, కర్షకుల ప్రయోజనాలకు వ్యతిరేక విధానాలను మానుకోవాలని, వాటిని ఉపసంహరించుకోవాలని పలువురు కార్మిక, ఉద్యోగ సంఘ నాయకులు అన్నారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని కార్మిక, కర్షక ఉద్యోగ సంఘాల నాయకులు ఒకరోజు సమ్మె నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఎల్ఐసి ఉద్యోగుల ఒకరోజు సమ్మె చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు నూతన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అన్నారు. భీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పెంపును ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ సమ్మెలో యూనియన్ అధ్యక్షులు జి. రుషిత్ రెడ్డి, కార్యదర్శి ఎం. ప్రేమ్ కుమార్‌తో పాటు శ్రీనివాస్, రవి కుమార్, చందర్, కుమారస్వామి, బి. కుమారస్వామి, ఇతర ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## వీణవంక మండల కేంద్రంలో కార్మికుల ర్యాలీ...

**వీణవంక, ప్రభాత వార్త:**

దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలలో భాగంగా గురువారం వీణవంక మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యములో జాయింట్ ట్రేడ్ ప్లాట్ ఫామ్, వ్యవసాయ కార్మికులు వీణ వంక లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుండి బస్ స్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, సమ్మెకు దిగడంతో



విజయవంతమైందన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రములో అధికారం చేపట్టిన 12 సంవత్సరాలలో ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు ముందుకు తీసుక వచ్చిందన్నారు. కార్మికులు పోరాటాలతో సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుక వచ్చిందన్నారు. పోరాడి సాధించుకున్న 29 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, పని భారం తగ్గించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. అంతే కాకుండా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కేంద్రం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు రద్దు చేయకపోతే కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తాయని ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చొప్పరి శ్రీనివాస్, హమాలీ మండలి కార్యదర్శి తడిగొప్పుల రాజయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు కొమురయ్య, శంకర్, కండె సదయ్య, మంత్రి రవితో పాటు 50 మంది పాల్గొన్నారు.

## కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు సమ్మె...

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గ్రామ పంచాయతీ మండల నాయకుడు పురుషోత్తం అధ్యక్షతన ర్యాలీ ప్రదర్శన, ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో కుల వివక్షత పోరాట సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు మంద సంపత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని, కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్స్ గా విభజించి, కార్మికుల హక్కులను తొలగించారని పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడానికి కేంద్ర ప్రభుత్వం క్రమేపి బడ్జెట్ తగ్గిస్తుందని, ఈ పథకాన్ని రద్దు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందని అన్నారు. 2025 విత్తన బిల్లు తెచ్చిన మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా విత్తనాల ఉత్పత్తి రాష్ట్రాల పరిధిలోనే ఉండేదని, దానిని కార్పొరేట్ శక్తులకు అప్పగించడం ద్వారా విత్తన రైతుల పొట్టలు కొట్టిందన్నారు. విద్యుత్ సంస్కరణ చట్టం తెచ్చి, విద్యుత్ సంస్థను ప్రైవేటుకు అప్పగిస్తుందని, విద్యుత్ ప్రైవేట్ పరమైతే ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీలు రద్దయి, విద్యుత్ చార్జీలు పెరిగి ప్రజలపై భారాలు పడతాయని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మేకల రవి మాట్లాడుతూ 4 లేబర్ కోడ్స్, జిబిజి రాంజీ చట్టాన్ని, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26,000 అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణాల సంఘం అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్, హమాలీ మండల నాయకులు దాసరి రవి, గ్రామ పంచాయితీ మండల అధ్యక్షుడు శనిగరపు పురుషోత్తం, ఇసంపెల్లి ఐలయ్య, భాస్కర్, పంచాయతీ మండల కమిటి సభ్యులు మంద రాజు, సురేష్, రమ రమాదేవి, రమేష్, రాజు గూడూరు, అంబాల తదితర కార్మికులు పాల్గొన్నారు.



# నేడే ఓట్ల లెక్కింపు

**గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్తి ఏర్పాట్లు**

**ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభం**

**మూడు రౌండ్లలో ప్రక్రియ పూర్తి।80 మంది సిబ్బంది నియామకం**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం నగరపాలక సంస్థ ఎన్నికల ఓట్ల లెక్కింపును ఫిబ్రవరి 13న గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది, రిటర్నింగ్ అధికారులు (ఆర్ఓలు), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్ఓలు) కోసం గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లెక్కింపులో పాల్గొనే సిబ్బంది ఉదయం 6 గంటలకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఉదయం 8 గంటలకు ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు చేపట్టి, అనంతరం అన్ని డివిజన్లకు సంబంధించిన బ్యాలెట్ బాక్సుల్లో పోలైన ఓట్ల లెక్కింపును ఏకకాలంలో ప్రారంభిస్తామని తెలిపారు.





వెయ్యి ఓట్లకు ఒక రౌండ్ చొప్పున దాదాపు మూడు రౌండ్లలో లెక్కింపు ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నారు. లెక్కింపును సమర్థవంతంగా నిర్వహించేందుకు 180 మందిని కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లుగా ప్రత్యేకంగా నియమించినట్లు వెల్లడించారు. శిక్షణా కార్యక్రమంలో శిక్షకులు కె. శ్రీనివాస్, జె. శ్రీనివాస్, నగరపాలక సంస్థ ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, డీఈ శాంతిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు మరణ శాసనంగా మారిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## కల్లెపల్లి అశోక్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి

జూలపల్లి,ప్రభాతవార్త:



గురువారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జూలపల్లి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసీల్దార్ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కల్లెపల్లె ఆశోక్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ భారత కార్మికవర్గం ప్రాణత్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లోని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను (2019, 2020 సంవత్సరాలలో) మోడీ ప్రభుత్వం తెచ్చింది. వీటికి వ్యతిరేకంగా భారత కార్మికవర్గం గత 6 సరౌరాలుగా చేసిన అందోళనపోరాటాల ఫలితంగా ఇంతకాలం వాటిని అమలు చేయకుండా అడ్డుకోగలిగాము. కాని పెట్టుబడిదారుల, పారిశ్రామికవేత్తల, కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికుల్ని నిరాయుధులను చేసి కట్టు బానిసలుగా మార్చేందుకు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ అమలుకు 2025 నవంబర్ 21న నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ లేబర్ కోడ్స్ అమలైతే పంచాయితీ కార్మికులకు ఇప్పుడున్న అరకొర సౌకర్యాలు, హక్కులు కూడా పోతాయి. బతుకులు బానిసత్వంలోకి నెట్టబడ తాయి. ఏ హక్కులు లేని అనాధలుగా మారిపోతారు. కార్మికవర్గం భవిష్యత్ కోసం ఈ 4 లేబర్ కోడ్స్న. అమలు కాకుండా అడ్డుకోవాలి. ఫిబ్రవరి 12న పూర్తి రోజు పని బంద్ చేసి అందరు సమ్మెలో పాల్గొనాలని కోరుతున్నాము అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 12,790 గ్రామ పంచాయితీల్లో సుమారుగా 60,000 మంది గ్రామ పంచాయితీ. ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. గ్రామాలలో పారిశుద్ధం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డ్రైనేజి, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంఠ ధామాలు తదితర కేటగిరీల్లో వివిధ పనులు చేస్తున్నారు. మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులకు కొంతమేరకైన రక్షణ కల్పిస్తున చట్టాల మార్పుతో ఏండ్ల తరబడి పంచాయతీ కార్మికులు కోరుతున్న సంక్షేమ పథకాలైన పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్, ప్రమాద బీమా, పెన్షన్ లాంటి హక్కులు ఈ మార్పుల వల్ల భవిష్యత్ తరాల కార్మికులకు శాశ్వతంగా దూరం చేయబడుతున్నాయి. 4 లేబర్ చట్టాలను రద్దు చేసే అంతవరకు కూడా ఈ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అంగన్వాడీ, హమాలీ, ఆశా, మధ్యాహ్నం భోజనం కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లిలో ప్రజా సంఘాల గర్జన

## కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిపై సార్వత్రిక సమ్మె

పెద్దపల్లి, ప్రభాతవార్త:

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్తూపం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ), తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్), తెలంగాణ రైతుకూలి సంఘం, ఎఐఎఫ్‌టియు సంఘాల నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. కార్మికుల హక్కులను, కనీస వేతనాలను మరియు సమ్మె చేసే హక్కును కాలరాస్తూ, పని గంటలను పెంచేలా తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, దీని స్థానంలో తీసుకువచ్చిన వీబి రాంజీ చట్టాన్ని రద్దు చేసి, బడ్జెట్ కేటాయింపులు పూర్తిస్థాయిలో కేంద్రమే భరించాలని స్పష్టం చేశారు. రాష్ట్రాల వాటా పెంపు అనేది ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసే కుట్ర అని వారు విమర్శించారు. విద్యుత్ సంస్కరణల పేరుతో సామాన్యులపై భారం మోపే విద్యుత్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, అమెరికాతో కుదుర్చుకున్న వ్యవసాయ, వాణిజ్య ఒప్పందాల నుండి భారత్ వైదొలగాలని, లేనిపక్షంలో భారత వ్యవసాయ రంగం నిర్వీర్యమవుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా, మధ్య భారతంలో ఆదివాసీల హననానికి కారణమవుతున్న 'ఆపరేషన్ కగార'ను వెంటనే నిలిపివేయాలని వారు కోరారు.



కేంద్రం అనుసరిస్తున్న ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమరయ్య, తెలంగాణ రైతుకూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెలుతురు సదానందం, ఏఐఎఫ్టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, సిపిఐఎంఎల్ జిల్లా నాయకులు కోరేపు రాజయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ఈ నెల 18న జాబ్ మేళా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు ఈ నెల 18వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ సంస్థలైన టాటా మోటార్స్ మరియు హుండాయ్ కంపెనీల్లో 40 సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, ఎంపికైన వారు పెద్దపల్లి, రామగుండం, కరీంనగర్ ప్రాంతాల్లో పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఐటిఐ, డిప్లమా (ఎలక్ట్రికల్, మెకానికల్) లేదా ఏదైనా డిగ్రీ అర్హత కలిగి, 19 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 18న బుధవారం ఉదయం 11 గంటలకు తమ విద్యార్హత పత్రాల జిరాక్స్ కాపీలతో పెద్దకాల్వల వద్ద ఉన్న నూతన కలెక్టర్ భవన సముదాయంలోని మొదటి అంతస్థు, రూమ్ నెంబర్ 233లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం 8985336947, 8121262441 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో వివరించారు.

# పెద్దపల్లి వార్త



# ఆకెనపల్లిలో 'ఇందిరమ్మ ఇల్లు' స్లాబ్ పనులకు శ్రీకారం

## సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ చేతుల మీదుగా శాస్త్రోక్త ప్రారంభం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఆకెనపల్లి గ్రామంలో మరో ముందడుగు పడింది. గ్రామ పరిధిలోని వార్డు సభ్యులు ఉప్పులేటి మమత పవన్‌కు మంజూరైన 'ఇందిరమ్మ ఇల్లు' నిర్మాణంలో భాగంగా సోమవారం స్లాబ్ పనులను గ్రామ సర్పంచ్ గాదె స్రవంతిసుధాకర్ శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఇల్లు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతుండటంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాదె స్రవంతిసుధాకర్ మాట్లాడుతూ, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కృషితో ప్రభుత్వం ప్రతి పేదవానికి పక్కా ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, సకాలంలో పూర్తి చేసి గృహప్రవేశానికి సిద్ధం చేయాలని అధికారులు, మేస్త్రీలకు సూచించారు. సొంతింటి కల నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందని లబ్ధిదారురాలు ఉప్పులేటి మమత పవన్ తెలిపారు. పనులు పర్యవేక్షిస్తూ అండగా నిలుస్తున్న సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. రమేష్, మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు మర్రి రాజ్‌కుమార్, ఉప్పులేటి శేఖర్, ఉప్పులేటి మల్లమ్మ, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఓదెల,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద శైవ క్షేత్రాలలో ఒకటైన పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి బ్రహ్మోత్సవాలకు దేవాలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు ఈ బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 12 నుండి ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయని ఆలయ ఈవో బి సదయ్య పేర్కొన్నారు ఫిబ్రవరి 12 గురువారం వేద పండితులు ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలతో ప్రారంభించారు ఫిబ్రవరి 13 శుక్రవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలతో ప్రారంభమై ఉదయం 10 గంటల 30 నిమిషాలకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు ఉదయం 9 గంటల వరకు దేవస్థానమునకు రాగలరని శాశ్వత శివ కళ్యాణ దాతలు ఫిబ్రవరి 13 శుక్రవారం జరిగే స్వామివారి కళ్యాణం లో పాల్గొనగలరని ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో అర్చక బృందం ఆలయ ధర్మకర్తలు కట్కూరి సమ్మిరెడ్డి తీర్థాల రాజారామ్ కోదాటి మనోహర్ రావు జీలుక రవీందర్ ఈరవేణి రవికుమార్ తోపాటు ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు

# నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం




### అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ

### గెలుపు పై ఆశలు

చొప్పదండి ,ప్రభాతవార్త:

పురపాలక సంఘం ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనుంది శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుండి కౌంటింగ్ ప్రారంభం కావడంతో అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది గెలుస్తామా ఓటమి చవిచూస్తామా అనే కోణంలో అభ్యర్థుల మానసిక వేదనలు తీవ్రంగా ఉన్నాయి ప్రధాన పార్టీలు కాంగ్రెస్ బిజెపి లు ఎన్ని సీట్లను కైవసం చేసుకుంటామని దానిపై చర్చలు చేపడుతూ వార్డులలో జరిగిన ఎన్నికల




పోలింగ్ సర్వే పరిశీలించుకుంటూ తమకు ఎన్ని సీట్లు వచ్చే అవకాశం ఉంది అని లెక్కలు వేసుకుంటున్నారు పట్టణంలో 14 వార్డులు ఉండగా 64 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు ఈనెల 11న ఎన్నికల ఓటింగ్ నిర్వహించగా బ్యాలెట్ బాక్సులను చొప్పదండిలోని డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూములో భద్రపరిచారు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చొప్పదండి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురవేసే దిశగా తీవ్ర ప్రయత్నాలను చేశారు ఆయన ప్రయత్నాలు ఫలించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయం పలువురి నుండి వెలుబడుతుంది ఏది ఏమైనా కౌంటింగ్ ప్రారంభమైన రెండు గంటల్లోనే అభ్యర్థుల భవితవ్యం బయటపడే అవకాశం ఉంది నేటితో అభ్యర్థుల ఉత్కంఠకు తెరపడనుంది

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు విద్యార్థి ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త,



ఈనెల 13 వ నుండి మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి క్రికెట్అండర్ 17 ఇయర్స్ విభాగంలో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలుర జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) చొప్పదండి విద్యార్థి జి రామ్ చరణ్ 10వ తరగతి ఎంపికైనాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. జనవరిలో సిరిసిల్లలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలో ప్రతిభ కనబరిచి కరీంనగర్ ఉమ్మడి జిల్లా జట్టు కు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్న విద్యార్థిని,శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ ను అభినందిస్తూ ఈ పాఠశాలలో విద్యార్థులకు వివిధ క్రీడాంశాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, ,విద్యార్థులు రాష్ట్రస్థాయికి వెళ్తున్న జి రామ్ చరణ్ ను అభినందించారు.

## కౌంటింగ్ కు సర్వం సిద్ధం

చొప్పదండి ప్రభాతవార్త,



పురపాలక సంఘం ఎన్నికలలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనుండి అధికారులు కౌంటింగ్ కు సర్వం సిద్ధం చేశారు పట్టణంలోని డిగ్రీ కళాశాల భవనంలో స్ట్రాంగ్ రూమ్ లో బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచారు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ ను ప్రారంభిస్తారు కౌంటింగ్ చేయడం కోసం ఒక హాలును ఏర్పాటు చేసి 14 టేబుల్ లను వేశారు కౌంటింగ్లో మొదటి రౌండ్ లోనే ఫలితాలు విడుదల అవుతాయి కౌంటింగ్ సూపర్వైజర్లుగా కౌంటింగ్ సూపర్వైజర్లగా 14 మందిని నియామకం చేయగా కౌంటింగ్ అసిస్టెంట్లుగా 28 మందిని నియామకం చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు చైర్మన్ ఎన్నికను ఈనెల 16న చేపట్టనున్నారు

## పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

నేడు నిర్వహించనున్న పురపాలక సంస్థల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలోని మిని ఫంక్షన్ హాలులో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్ వైజర్లకు ప్రత్యేక శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్లలెక్కింపు కేంద్రంలో అనుసరించాల్సిన నియమావళి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, టేబుల్వైజ్ కౌంటింగ్ విధానం, బాలెట్ పేపర్ల వేరు చేయుట, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విధానం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగాజిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తయ్యే సరికి ఫలితాలను సమగ్రంగా నమోదు చేసి, సంబంధిత అభ్యర్థుల ఏజెంట్లు సంతకాలు తీసుకోవాలని, తదుపరి పరిశీలకుల అనుమతితో విజేతలను ప్రకటించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. లెక్కింపు కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు. గుర్తింపు కార్డు కలిగిన వ్యక్తులకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. సిబ్బంది ఉదయం 7 గంటల వరకు లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, అనుమతి పొందిన వ్యక్తులకే ప్రవేశం కల్పించబడుతుందని స్పష్టం చేశారు.లెక్కింపు సిబ్బంది సమయానికి కేంద్రాలకు హాజరై తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఎలాంటి.పొరపాటుకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ శిక్షణ సమావేశంలో ఎస్పి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గారేపల్లిలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

### స్వయంగా పర్యవేక్షించిన సర్పంచ్ సదవలి

కాటారం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని గారేపల్లి యాదవ వార్డులో గురువారం పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో సర్పంచ్ పంతకాని సదవలి ఈ పారిశుధ్య డ్రైవ్ను స్వయంగా ప్రారంభించి పర్యవేక్షి ంచారు.మురికిగుంటలు, పిచ్చిమొక్కల తొలగింపు..వార్డులోని వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పారిశుధ్య కార్మికులతో కలిసి సర్పంచ్ తొలగింపజేశారు. డ్రైనేజీ కాలువల్లో పూడిక తీయడంతో పాటు, రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సర్పంచ్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు చీమల వంశీ పాల్గొని పారిశుధ్య కార్మికులకు సూచనలు చేశారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. వార్డు ప్రజలతో పాటు పంచాయతీ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలనాశాస్త్ర విభాగంలో విస్తృత ఉపన్యాస కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



ప్రభుత్వ పాలనా శాస్త్రం, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో ఒకరోజు విస్తృత ఉపన్యాసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విభాగం విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. గంగిడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ " సిద్ధాంత గ్రంథ రచనలో మెలుకువలు" అనే అంశంపై మాట్లాడుతూ సిద్ధాంత గ్రంథ రచనలో పరిశోధక విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు మరో విశ్రాంత ఆచార్యులు ఆచార్య యం.విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలు వాటి ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థ పై ఏ విధంగా ప్రభావితం చేసిందో వివరించారు. ప్రొఫెసర్. పెద్దమళ్ళ శ్రీనివాసరావు, విభాగాధిపతి డా. ఆకుతోట శ్రీనివాసులు, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా. చీకటి శ్రీను,ప్రొఫెసర్. చొక్కయ్య, ప్రొఫెసర్. అంజయ్య, డా. ఉమశంకర్, డా.మోహన్, డా.దేవేంద్ర చారి పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె విజయవంతం

చొప్పదండి ప్రభాతవార్త,




దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె చొప్పున పట్టణంలో విజయవంతం అయ్యింది ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పునూటి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ముందుకు తీసుకువస్తుంది అని అన్నారు దశాబ్ద కాలంలో కార్మికులు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగింది అని పేర్కొన్నారుఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 19 21 21 24 29 కి విరుద్ధమైనది కోడ్స్ అమలు జరుగుతే కార్మిక ఉద్యోగ సంఘాలు ఏర్పాటు కష్టతరం అవుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారంపల్లి నాగభూషణం కార్యదర్శి కృష్ణారి సిఐటియు మండల కన్వీనర్ గంగిపల్లి కుమార్ ఎం శ్రీనివాసు శేఖర్ రైస్ మిల్ ఆపరేటర్ యూనియన్ నాయకులు చంద్ర రెడ్డి రాజిరెడ్డి వ్యవసాయ మార్కెట్ అమాలి సంఘం నాయకులు మారం సత్తయ్య గుంటి అంజయ్య మల్లేశం మున్సిపల్ యూనియన్ వడ్లూరు అంజయ్య కొత్తూరు లక్ష్మి మరియు నాయకులు నరసింగం మల్లేశం శేఖరు శ్రీనివాస్ సత్యనారాయణ తదితరులు 150 మంది కార్మికులు పాల్గొన్నారు

## మల్లన్న పల్లెలో కుక్కల బెడద

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని కాట్నపల్లి అనుబంధ గ్రామం మల్లన్న పల్లెలో కుక్కల బెడద ఎక్కువ అయింది కుక్కలు దాడి చేయడంతో పలువురికి గాయాలు అయ్యాయి ఈ మేరకు మదనపల్లికి చెందిన జాడి శ్రీనివాస్ పైన కుక్కలు దాడి చేయగా ఆయన గాయాలపాలు అయ్యారు దుర్గం ప్రవీణ్ కు చెందిన ఆవు దూడల పైన కూడా కుక్కలు దాడి చేసి గాయపరిచాయి చొప్పదండి నుండి మల్లన్న పల్లె గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద కుక్కలు ద్విచక్ర వాహనాలపై వెళుతున్న వారిని వెంబడించి దాడి చేస్తున్నాయి కుక్కల బెడద నుండి కాపాడాలని మల్లన్న పల్లె గ్రామస్తులు కోరుతున్నారు

# కోనరావుపేటలో విద్యుత్ గ్రామపంచాయతీ కార్మికుల గర్జన

### -విద్యుత్ సవరణ బిల్లు 2025ను రద్దు చేయాలి
### -రాష్ట్ర అధ్యక్షులు కె. ఈశ్వర్

ప్రభాతవార్త కోనరావుపేట:

దేశవ్యాప్త సమ్మెలో భాగంగా తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గ్రామపంచాయతీ కార్మికులు సెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో కోనరావుపేట మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కర్నాల అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమ్మెకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వంతీసుకువచ్చిన విద్యుత్ సవరణ బిల్లు 2025ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగ ప్రైవేటీకరణ వల్ల సామాన్య ప్రజలపై భారంతో పాటు కార్మికుల భవిష్యత్తు అంధకారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల పొట్టకొట్టే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, నిలిపివేసిన ఎఫ్.టి.ఎ ని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఐటిఐ చదివిన కార్మికులను అసిస్టెంట్ హెల్పర్ అని పిలవడం సిగ్గుచేటని, వారిని వెంటనే జెఎల్ఎమ్ గా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా నేతలు మాట్లాడుతూ.. సెస్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని, విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. 2025 సెప్టెంబర్ నుండి రావాల్సిన యాన్యువల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లను వెంటనే విడుదల





చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి విమల, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, ఆశా వర్కర్ల సంఘం ప్రతినిధులు వరలక్ష్మి, జమున, గ్రామ పంచాయతీ సంఘం నేతలు గోపాల్, శ్రీనివాస్, హమాలీ సంఘం రాజు, సురేశ్, మధ్యాహ్న భోజన పథక సంఘం కవిత, వసంత మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ-ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. వేములవాడ పట్టణంలోని ఎసఆరఆర్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికలపై సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడం ఖాయమని, అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఎంతో కష్టపడి పనిచేశారని ఆయన కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లామని, ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన అన్నారు. గత పాలకులు వేములవాడ పట్టణంలోని వార్డు సమస్యలను పూర్తిగా గాలికి వదిలేశారని, ఎమ్మెల్యే పదవిని వారు కేవలం ఒక హోదాగా మాత్రమే వాడుకున్నారని విమర్శించారు. అయితే తాము మాత్రం ప్రజల కోసం పని చేస్తున్నామని, ప్రచారంలో గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించి పట్టణాన్ని వేగంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ, టిఆర్ఎస్ పార్టీలు ఫెవికల్ బంధంతో కాంగ్రెస్ పై అసత్య ఆరోపణలు చేశాయని, ఓటమి భయంతోనే వారు కయ్యానికి కాలు దువ్వారని మండిపడ్డారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని, టికెట్ ఆశించి రాని వారికి కూడా భవిష్యత్తులో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కౌన్సిలర్ అభ్యర్థులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆది శ్రీనివాస్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, 28 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, బిఎలఏలు, ఎన్రోలర్లు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

యూనియన్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ సురేష్ అన్నారు వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో గురువారం రోజున జరిగిన యూనియన్ బ్యాంక్ సేవలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఆర్బిఐ ఫైనాన్షియల్ లిటరసీ వీక్ 2026 లో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వేములవాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో లింగంపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు బ్యాంకు సేవలు లావాదేవీల పై అవగాహన కల్పించారు కేవైసీ అప్డేట్ సైబర్ మోసాల నివారణ సురక్షిత బ్యాంకింగ్ సేవలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు ఈ బ్యాంక్ కార్యక్రమంలో వేములవాడ బ్యాంక్ మేనేజర్ సురేష్ మరియు సిఎల్ఎఫ్ కౌన్సిల్ మధు బీసీ పాయింట్ లింగంపల్లి లక్ష్మి



నరసయ్య గ్రామ సర్పంచ్ సామ తిరుపతిరెడ్డి మరియు ఉప సర్పంచ్ జలపతి గ్రామస్తులుకంటే మల్లయ్య నరసింహారెడ్డి రాజయ్య రాములు గ్రామ కార్యదర్శి ప్రేమ్ చందు మరియు వార్డు సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వేములవాడ వార్త



## హనుమాజీపేట పాఠశాలలో సామాజిక అంశాలపై అవగాహన సదస్సు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



ఆపదలో ఉంటే 1098. కాల్ చేయండి జిల్లా కోఆర్డినేటర్ రోజా సమాజంలో బాలలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి విద్యార్థులు చైతన్యవంతులు కావాలని మహిళా శిశు సాధికారత విభాగం జిల్లా కోఆర్డినేటర్ రోజా పిలుపునిచ్చారు గురువారం వేములవాడ రూరల్ మండలం పరిధిలోని హనుమాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టంతే చట్టరీత్యా నేరమని చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించారు అనాథ పిల్లల కిడ్నాపింగ్ పిల్లలపై జరుగుతున్న వివిధ రకాల వేధింపులు సమాజంలో గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న అక్రమ కార్యకలాపాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు పిల్లలు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న వేధింపులకు గురి అవుతున్న వెంటనే1098కి డయల్ చేసి సమాచారం అందించాలని ఆమె కోరారు ఈ నెంబర్ ద్వారా లభించే సహాయం ఫిర్యాదు చేసే విధానంపై విద్యార్థులకు ప్రాక్టికల్ గా వివరించారు భయం వీడి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంతారావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తమ రక్షణ పై అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ అదో లెసన్ సేఫ్టీ క్లబ్ కన్వీనర్ వి పద్మ పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువుల సంత ప్రారంభం

ప్రభాతవార్త కొనరావుపేట:



కొనరావుపేట మండల కేంద్రంలో గురువారం పశువుల సంత ను ప్రారంభించిన సర్పంచ్ మస్కూరి కాశీరాం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో మేకలు గొర్లు పాడి గేదలు విక్రయానికి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని మండల కేంద్రంలోని పశువుల సంత ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ కార్యక్రమం చేపట్టమని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జింక రేవతి కరుణాకర్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి సాయి తదితర నాయకులు పాల్గొన్నారు

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

చందుర్తి ప్రభాతవార్త:

నాలుగవ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జిల్లా పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు మల్యాల నర్సయ్య అన్నారు. చందుర్తి మండల గ్రామపంచాయతీ కార్మికులు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగవ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ దేశ వ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా చందుర్తి మండల పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ హైర్, ఫైర్ విధానం రద్దు చేయాలన్నారు. ఐసిటి ఉద్యోగ, ఉపాధి భద్రకై 8 ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని. ఐటి విద్యుత్ సవరణ బిల్లు 2025 రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షంచి, కనీస వేతనాల పెంచలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు నరేష్, కారోబార్లు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

భూపాలపల్లి మున్సిపాలిటీకి నిర్వహించబడిన ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. ఓట్ల లెక్కింపును పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు డా బిఆర్ అంబేడ్కర్ క్రీడా ప్రాంగణంలోని మిని ఫంక్షన్ హాలులో మొత్తం 10 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి టేబుల్‌కు ఒకరేసి 10 మంది రిటర్నింగ్ అధికారులు నియమించినట్లు తెలిపారు. అదనంగా కౌంటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు 12 మంది టేబుల్ సూపర్‌వైజర్లు, 20 మంది అసిస్టెంట్లు, అలాగే ఇతర సహాయక సిబ్బంది 40 మందిని నియమించినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపును మొత్తం 3 రౌండ్లలో పటిష్ట పర్యవేక్షణ, వీడియో గ్రఫి మధ్య నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రౌండ్ అనంతరం ఫలితాలను స్పష్టంగా ప్రకటించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# సైబర్ మోసాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కెడిసిసి బ్యాంక్ మేనేజర్ కె.ఉదయశ్రీ

మంథని రూరల్ ప్రభాతవార్త:



లోన్ యాప్, లాటరి, పార్ట్ టైం జాబ్స్, విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పాన్ కార్డ్స్ అప్డేట్, ఆదార్ కార్డు లింకేజి పేరుతో మెసేజెస్, ఓటిపిలు రాగానే ఆశపడి ఓపెన్ చేసి మోసపోవద్దని కెడిసిసి బ్యాంక్ మేనేజర్ కె.ఉదయశ్రీ అన్నారు. గురువారం మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత అవహగాహన సదస్సులో కెడిసిసి బ్యాంక్ మేనేజర్ కె.ఉదయశ్రీ మాట్లాడుతూ, గూగుల్ లో లోన్స్ యాప్స్ కోసం సెర్చ్ చేయవద్దని, నేరగాళ్ళు మన అకౌంట్ లో కొంత ముందుగా డబ్బులు జమ చేసి ఆ తదుపరి మన అకౌంట్ లోని డబ్బులను కాజేస్తారని అన్నారు. డెబిట్, క్రెడిట్ కార్డులు ఉపయోగించేటప్పుడు కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సహకార బ్యాంక్ యందు ఖాతా కలిగిన ప్రతి ఒక్క ఖాతాదారు కేవైసీ వివరాలు సమర్పించాలని కోరారు.అలాగే ప్రతీ ఒక్క రైతుకు పంట ఋణం అందించేందుకు బ్యాంకు ఎల్లప్పుడూ ముందు ఉంటుందని, కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణ పంపిణి చేస్తున్నామని తెలిపారు. నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. సౌభాగ్య డిపాజిట్ పథకం 333 రోజులకు గాను సాధారణ పౌరులకు 8.0, సీనియర్ సిటిజన్లకు 8.5శాతం వడ్డీ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, అలాగే మహిళలకు ప్రత్యేకంగా 8.50 వడ్డీ సౌకర్యం కల్పిస్తున్నామని, ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక, జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సహకార బ్యాంక్, సంఘాల ద్వారా అందిస్తున్న ఋణాలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సహకార బ్యాంక్ ద్వారా పాడిపశువులు, గొర్రెలు, పండ్లు, ఆయిల్ ఫాం తోటల పెంపకం, పాలీహౌస్లు, పవర్ టిల్లర్స్, గోదాంలకు, ట్రాక్టర్స్, హార్వేస్టర్లు, గోల్డ్ లోన్స్, స్వయం సహాయక సంఘాలకు, గృహ నిర్మాణాలు, కొనుగోళ్లకు, వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు వ్యక్తిగత, విదేశీ విద్యా, మార్టిగేజ్, ఎస్ హెచ్ జి, జెఎల్ జీ, ఇళ్ల రిపేరుకు, ఇంటిరియర్ డెకరేషను, పీఎంఇజిపి, కార్పొరేషన్ ఋణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే సహకార బ్యాంక్ ద్వారా యూపిఐ, ఐఎంపిఎస్, గూగుల్ పే, ఫోన్ పే, ఆన్లైన్ సేవలు ఖాతాదారులకు అందుబాటులో ఉన్నాయని, వీటిని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి పథకానికి రూ.436, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం రూ.20 చెల్లించి ఉపయోగించుకోవాలని ఖాతాదారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కన్నెబోయిన కొమురయ్య, ఉపసర్పంచ్ ఆకుల ప్రత్యూషసాయికుమార్, నాయకులు మెండె రాజయ్య, మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, కెడిసిసి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సందేబోయిన శ్రీనివాస్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్ కుమార్, వసంత, బ్యాంక్ సిబ్బంది పూజిత, మహేందర్, మహేశ్వరి, సాయి, సహకార సంఘం సిబ్బంది దుబ్బాక సదాశివ్,నారమల్ల విద్యాసాగర్,బొద్దుల సమ్మయ్య, పైడాకుల రాకేశ్, గుడేల్లి మధుమోహన్, రాగం అశోక్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు కోడ్‌లకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## -తహసిల్దార్‌కు వినతి

రామగిరి ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెలో భాగంగ రామగిరి మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం నిర్వహించి రామగిరి మండల తాహసిల్దార్ పర్నంది సుమన్ కు వినతిపత్రం అందించారు. మండలంలోని సిఐటియుతో పాటు అన్ని ప్రజాసంఘాలు తెలంగాణ చౌరస్తా నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి రామగిరి మండల తహసిల్దార్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం అమలు చేయదలచిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేసి పాత చట్టాలను కొనసాగించాలని, అలాగే అన్ని రంగాల కార్మికులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని అన్నారు.అలగే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి, పనిదినాలను 200 రోజులకు పెంచాలని, 2025 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, కార్మిక, కర్షక, కూలి,వ్యతిరేక విధానాలను కేంద్ర



ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో రామగిరి సీఐటీయు మండల కన్వీనర్, కో కన్వీనర్ ఎద్దు కుమార్, నాయకులు అహ్మద్ పాషా,వనజరాణి, కె. రామచందర్, దొడ్డిపేట కనకయ్య,సిహెచ్ శేఖర్ ,ఎం శ్యామల, చిందం శంకర్, బి. విజయబాబు, వై. సుగుణాకర్, ఆర్ సుష్మ,సిహెచ్ శ్రీలత, పి లక్ష్మి,ఏ. రాజమణి,రాణి,బానయ్య,టి. సుమలత, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు ఇతర ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు నిరసన

## ముత్తారం తహసీల్దార్‌కు వినతి

ముత్తారం, ప్రభాతవార్త:

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక



విధానాలకు నిరసనగా గురువారం ముత్తారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు పాల్గొని తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని మరియు గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తూ పని దినాలను 200 రోజులకు పెంచాలని వారు కోరారు. అలాగే 2025 విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, దీనివల్ల రైతులకు అందుతున్న ఉచిత విద్యుత్, పేద వినియోగదారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ కార్మిక, వ్యవసాయ కూలీల పొట్ట కొట్టే విధానాలను మానుకోవాలని, లేనిపక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిఐటియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంథని వార్త

# నేడు ఓటరు తీర్పు

## -మంథని మున్సిపల్‌లో

## 48 మంది అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే

మంథని ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనున్నది. మంథని మున్సిపాలిటీ లోని 13 వార్డులకు గాను 45 మంది అభ్యర్థులు పోటీ చేశారు. వీరిలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఫార్వర్డ్ బ్లాక్ ,బిఎస్పి తో పాటు పలువులు స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేశారు. మున్సిపాలిటీలో 14,402 మంది ఓటర్లు ఉండగా వారిలో 11,056 మందు ఓటు హక్కును వినియోగించుకున్నారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు జూనియర్ కళాశాలలో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. కౌంటింగ్ ప్రక్రియ సక్రమంగా జరగడానికి ఎన్నికల అధికారులు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు .పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎంపిక

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం దర్యాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థి క్రీడారంగంలో సత్తా చాటాడు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రిమ్మలపూడి చిరు వెంకట ప్రసాద్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచాడు. తనదైన శైలిలో బౌలింగ్ చేస్తూ ప్రత్యేక నైపుణ్యాన్ని ప్రదర్శించిన ప్రసాద్, నేటి నుండి మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో ప్రారంభం కానున్న రాష్ట్ర స్థాయి బాలుర క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడేందుకు ఎంపికయ్యాడు. తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన చిరు వెంకట ప్రసాద్‌ను ఎంఈఓ హరిప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్, పీడీ స్వప్న ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థి అయి ఉండి, క్రీడల్లో రాణిస్తూ పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకువచ్చినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# లక్కారం అభివృద్ధికి అందరి భాగ్యస్వామం కావాలి

## సర్పంచ్ అత్తే చంద్రమోళి

## లక్కారంలో గ్రామ సభ

**ముత్తారం, ప్రభాతవార్త:** లక్కారం అభివద్ధికి ప్రజలందరి భాగ్యస్వామం కావాలని సర్పంచ్ అత్తే చంద్రమోళి కోరారు. ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో సర్పంచ్ అత్తే చంద్రమోళి అధ్యక్షతన గురువారం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలు, మంచినీటి సరఫరా, వీధి లైట్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్లూరి రాజ్ కుమార్, గ్రామ కార్యదర్శి దిలీప్, డాక్టర్ దీప్తి, గ్రామ ప్రజలు పాల్గొని గ్రామాభివృద్ధిపై చర్చించారు.



# నేడే తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

మొత్తం 46 టేబుల్‌లో ఏర్పాటు

ఒక్క టేబుల్ కు 3 రౌండ్లు లెక్కింపు

46 మంది కౌంటింగ్ సూపర్వైజర్స్

138 మంది కౌంటింగ్ అసిస్టెంట్స్

46 మంది మైక్రో అబ్జర్వర్స్ న్

230 మంది సిబ్బందితో ఎన్నికల కౌంటింగ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:







జగిత్యాల జిల్లాలో ఎన్నికల కౌంటింగ. ధర్మపురి రోడ్ లోని ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నారు.జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలు అనగా జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి మున్సిపాలిటీలు ఉన్నాయి జగిత్యాల జిల్లాలో ఈనెల 11న మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగగ ఈనెల 13 శుక్రవారం ధర్మపురి రో రోడ్డు లోని ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ సైన్సు డిగ్రీ కళాశాలలో ఓట్ల లెక్కింపు జరగనుంది. జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలు జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి మున్సిపాలిటీ ఉండగా ఐదు మున్సిపాలిటీ సంబంధించిన బ్యాలెట్ బాక్స్ లు బుధవారం రాత్రి వరకు కౌంటింగ్ కేంద్రం వద్దకు తరలించి భద్రపరిచారు. ఈనెల 13 శుక్రవారం ఉదయం నుండి మున్సిపల్ ల సంబంధించిన కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఐదు మున్సిపాలిటీలలో జగిత్యాల మున్సిపల్ 17 టేబుల్లు కోరుట్ల మున్సిపాలిటీ 11 టేబుల్లు, మెట్టుపల్లి మునిసిపాలిటీగా 9 టేబుల్లు రాయికల్ మున్సిపాలిటీలో 4టేబులు ధర్మపురి మున్సిపాలిటీలు 5 టేబుల్లు ఏర్పాటు చేశారుఈ కౌంటింగ్ లో 46 టేబుల్ ఏర్పాటు చేసి ప్రతి వార్డుకు మూడు రౌండ్ల చొప్పున కౌంటింగ్ చేయనున్నారు 46 మంది సూపర్వైజర్లు 138 మంది కౌంటింగ్ అసిస్టెంట్ అధికారులు 46 మైక్రో అబ్జర్వర్ నియమించగా మొత్తం కౌంటింగ్ ఎన్నికల సిబ్బంది 230 వరకు ఈ ఎన్నికల సిబ్బంది పాల్గొని విధులు నిర్వహించనున్నారు. జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉండగా 136 వార్డులు ఉన్నాయి. కాగా మొత్తం ఐదు మున్సిపాలిటీలో 655 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలువగా ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ లో 135 మంది అభ్యర్థులు బిజెపి పార్టీ తరఫున 125 మంది బిఆర్ఎస్ పార్టీ తరఫున 135 మంది ఇండిపెండెంట్ 184 మంది మిగతా ప్రాంతీయ పార్టీలతో కలుపుకొని మొత్తం 655 మంది అభ్యర్థులు ఎన్నికలలో పోటీ చేశారు.కాగా ఎన్నికలు ప్రశాంతంగా జరగగా కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి కి చెందిన బ్యాలెట్ బాక్స్ లను ఎలక్షన్ పూర్తయిన తర్వాత బుధవారం రాత్రి వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని బరంపూర్ రోడ్డు లో గల ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో భద్రపరిచారు శుక్రవారం నిర్వహించిన అన్న కౌంటింగ్ లో 450 మంది పోలీసులు ఏర్పాటు చేసి పకడ్బందీగా ఎన్నికల కౌంటింగ్ చేయడానికి అధికారులు . ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కాగా 450 మంది పోలీస్ సిబ్బందిచే కౌంటింగ్ భద్రత ఏర్పాట్లు చేసినారు ప్రతి రౌండ్ కు 150 మంది అభ్యర్థులను కౌంటింగ్ హాలుకు పంపించి కౌంటింగ్ పూర్తి 15 0మంది అభ్యర్థులను పంపించ దానిని అధికారులు సన్నాహాలు చేసినారు. ఏది ఏమైనా ఒక 15 రోజుల నుండి మున్సిపల్ ఎన్నిక ప్రాక్టీరియా ప్రారంభంకాగా గ త వారం రోజుల నుండి ప్రచారాలు తీవ్రతలను చేసి వ్యూహాలతో ఒకరి కంట ఎక్కువ ప్రచారాలు నిర్వహించి ఎన్నికలు బుధవారం పూర్తి కాక శుక్రవారం బ్యాలెట్ బాక్సులు సోలో కౌంటింగ్ ప్రారంభం కాగా అభ్యర్థుల గెలుపు ఓటములు తెలుగు ఉన్నాయి.

## అటవీశాఖ నోడల్ ఆఫీసర్ పర్యటన

రామగిరి ప్రభాతవార్త:



రామగుండం3 ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్, నోడల్ ఆఫీసర్ సి.శరవణన్ (ఐ.ఎఫ్.ఎస్) గురువారం పర్యటించారు.వారికి ముందుగా రామగిరి అతిథి గృహమునందు ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ టి.లక్షీ ్మపతి గౌడ్, రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాక్రిష్ణ లు పుష్ప గుచ్ఛన్ని అందజేసి స్వాగతం పలికారు.అనంతరం సంబధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మందమర్రి ఏరియా లోని రామకృష్ణాపూర్ ఉపరితల గనికోసం రామగుండం3 ఏరియా ఓసిపి1 ఉపరితల గని పరిధిలోని ఓ.బి.డంపుపై కేటాయించిన 102 హెక్టార్ల (సి.ఎ.ల్యాండ్) భూమిని ప్రభుత్వ అటవీ శాఖకు అప్పగించడానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ టి.లక్షీ ్మపతి గౌడ్, రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ వారికి వివరాలు తెలియజేశారు.వారితోపాటు అటవీశాఖ హైదరాబాద్ నుండి విచ్చేసిన డిప్యూటీ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ డి.సంహిత, సైంటిఫిక్ ఆఫీసర్ నవీన్, సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్ ఫర్గెన్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ (కాలేశ్వరం సర్కిల్) డాక్టర్ బి.ప్రభాకర్ (ఐఎఫ్ఎస్), డీ.ఎఫ్.ఓ.శివయ్య, ఎఫ్ఆర్ఓలు వినయ్ నాయక్, రమేష్, తోపాటు ఇతర సింగరేణి, ఫారెస్ట్ అధికారులు ఉన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

### ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

వరంగల్ సిటి ఫిబ్రవరి12 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి అమలు చేస్తుందని ఆల్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు అన్నారు.ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ అధ్యక్షతన నాయకులు ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు పాశం రవి,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్,ఏఐసిటీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి,సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, బిఆర్టియు నాయకులు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, ఏఐసిసిటియు అక్కనపల్లి యాదగిరి, ఎస్కేయం (సంయుక్త కిసాన్ మోర్చా )రాచర్ల బాలరాజు,సోమిరెడ్డి శ్రీనివాస్ బి కే యం యు రాష్ట్ర అధ్యక్షుడు టి వెంకట రాములు పాల్గొని దేశవ్యాప్త సమ్మెను వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు.బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా సాధించుకున్న కార్మిక హక్కులను పెట్టుబడుదారులకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు తెస్తున్నారని అన్నారు.12 గంటల పనిని చట్టబద్ధం చేసి,సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తూ,కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కటినతరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం బరితెగించిందని ధ్వజమెత్తారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను తుంగలోకి తొక్కి కార్మికులు వెట్టి చాకిరి చేసే విధంగా ప్రయత్నంసాగితుందన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తూ కొత్త చట్టంతో నీరు గార్చే విదంగా ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారు.

# ధర్మపురి వార్త

## నూతన నియామకం

ధర్మపురి,ప్రభాతవార్త.



ధర్మపురి మండలం జైన గ్రామంలో పద్మశాలి సేవా సంఘం నూతన నూతన కార్యవర్గం కోసం గురువారం ఎన్నికలు నిర్వహించగా అధ్య క్షులుగా సుంకు మధుసూదన్ ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా అయ్యోరు సత్యం, ఉపాధ్యక్షులుగా పేరగాని తిరుపతి, కుడిక్యాల వెంకటేష్, సంయుక్త కార్యదర్శిగా గాజుల సత్యం, కోశాధికారిగా అంకం ప్రసాద్ లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని పద్మశాలి సేవా సంఘం మండల శాఖ అధ్యక్షులు మచ్చ సత్యంతో పాటు , గ్రామ నాయకులు సన్మానించారు.

## బాల్యమిత్రులకు ఘన సన్మానం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో చిలువకోడూరు గ్రామ సర్పంచిగా విజయం సాధించి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన దాసరి తిరుపతి గౌడ్ , అలాగే గొల్లపల్లి పట్టణ గాయత్రి మాత విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన పొలకల రాజ గణేష్ లను పదవ తరగతి బాల్యమిత్రులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా చిల్వాకోడూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి పూలమాలలు, శాలువాలతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ప్రజలకు సేవ చేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని దిన దిన అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కాంపల్లి హనుమన్లు, అల్లాడి గోపి, గుండి కొమురయ్య, పప్పుల వెంకన్న, నల్ల తిరుమల్ రెడ్డి, మహేష్ కుమార్, పల్లెర్ల రాజేందర్, ఒరగంటి పోచయ్య, ఆది మల్లారెడ్డి, మాణిక్యం, మారంపల్లి బాబు, బరిగల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికుల నిరాహారదీక్షకు అధిక సంఖ్యలో పాల్గొనాలి

వర్ధన్నపేట ఫిబ్రవరి 12 ప్రభాత వార్త

ఈనెల 17వ తేదీన ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ వద్ద కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం నిరాహారదీక్షకు కల్లు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కార్యదర్శి మెరుగు వీరస్వామి అన్నారు. గురువారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ ఆకేరు వాగు వద్ద ఉన్న తాటివనంలో కె.జి.కె.ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ గౌడ్స్ ఐక్యతను నిరూపించాలని రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ పిలుపు మేరకు గీత కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వం రానున్న ఆర్థిక బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కెటించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అమలు చెయ్యాలని డిమాండ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగాం యాకయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి సట్ల సూరయ్య,కమిటీ డైరెక్టర్స్ కొమ్మటి కుమారస్వామి, బూర సంపత్ గౌడ్,సట్ల నర్సింహులు,మెరుగు రాజారాం, మండల సమ్మయ్య,మడ్డి రాజయ్య గౌడ్,సమ్మెట సమ్మయ్య,బాలగొని రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం బల్దియా కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

-మొదట పోస్టల్ బ్యాలెట్లు..మధ్యాహ్నానికల్లా ఫలితాల వెల్లడి

-ఉదయం 8 నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం

-మొదట పోస్టల్ బ్యాలెట్లు.. తర్వాత రౌండ్ల వారీగా కౌంటింగ్

గోదావరిఖని ,ప్రభాతవార్త:




రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం గోదావరిఖని శారదానగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు. రిటర్నింగ్ అధికారి పర్యవేక్షణలో ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రారంభమవుతుంది. మొదటగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించనున్నారు. ఇప్పటివరకు 467 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదయ్యాయి. తపాలా ద్వారా మరికొన్ని ఓట్లు చేరే అవకాశమున్నప్పటికీ, అందిన వాటినే తొలి దశలో లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

### 59 డివిజన్లు.. 272 బ్యాలెట్ బాక్సులు

రామగుండం నగరంలోని 59 డివిజన్లలో బుధవారం నిర్వహించిన పోలింగ్‌లో మొత్తం 1,23,616 ఓట్లు పోలయ్యాయి. ఈ ఓట్లు 272 బ్యాలెట్ బాక్సుల్లో భద్రపరిచారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు అనంతరం డివిజన్ల వారీగా బ్యాలెట్ బాక్సులను అభ్యర్థుల సమక్షంలో తెరిచి, ఓట్లను ఓపెన్ డబ్బాలలో కుప్పలుగా పోస్తారు.అనంతరం వాటిని 25 ఓట్ల చొప్పున కట్టలుగా (బెండల్స్) విభజిస్తారు. ప్రతి రౌండ్‌కు 40 బెండల్స్ తీసుకుని గుర్తుల వారీగా వర్గీకరించి లెక్కిస్తారు. ఈ విధంగా మొదటి రౌండ్ ఫలితాలను ప్రకటిస్తారు.ఓట్ల సంఖ్యపై రౌండ్ల సంఖ్య ఆధారితంఒక్కో డివిజన్‌లో సుమారు వెయ్యి వరకు ఓట్లు ఉంటే రెండు రౌండ్లలోనే ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. రెండు వేలకుపైగా ఓట్లు నమోదైతే మూడు నుంచి నాలుగు రౌండ్ల వరకు లెక్కింపు కొనసాగుతుంది. సాధారణంగా మూడు రౌండ్లలోనే ఎక్కువ భాగం డివిజన్ల లెక్కింపు పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### రీకౌంటింగ్‌కు అవకాశం

లెక్కింపు కేంద్రంలో అభ్యర్థి గానీ, లేకపోతే అతని తరపున ఒక్కరే ఏజెంట్‌కు మాత్రమే అనుమతి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ప్రతి రౌండ్‌లో లెక్కించిన ఓట్లను అభ్యర్థులకు చూపించిన తర్వాతే ఫలితాలను ప్రకటిస్తారు.ఏదైనా డివిజన్‌లో ఫలితాలపై అభ్యర్థికి అనుమానం ఉంటే, సరైన కారణాలతో రాతపూర్వకంగా రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేయవచ్చు. అవసరమైతే రీకౌంటింగ్‌కు ఆదేశిస్తారు. రీకౌంటింగ్ పూర్తయ్యాకే తుది ఫలితాన్ని వెల్లడిస్తారు.

### మధ్యాహ్నం 3లోపు ఫలితాలు?

అన్ని ప్రక్రియలు నిరాటంకంగా సాగితే మధ్యాహ్నం 3 గంటలలోపు 59 డివిజన్ల ఫలితాలు ప్రకటించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో రామగుండం బల్దియా పాలకవర్గం ఎన్నికల ఘట్టం పూర్తిగా ముగియనుంది.కౌంటింగ్ నేపథ్యంలో కళాశాల ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశారు. అభ్యర్థులు, ఏజెంట్లు నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు.

# నేడే 'పుర' తీర్పు..

## ●ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యం!

పెద్దపల్లి, ప్రభాతవార్త:




జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా ముగిసింది. బుధవారం జరిగిన పోలింగ్‌లో ఓటర్లు తమ అభీష్టాన్ని ఈవీఎంలలో నిక్షిప్తం చేయగా, నేడు ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధమైంది. అభ్యర్థుల జయాపజయాలు తేలే గడియలు దగ్గరపడటంతో ప్రధాన పార్టీల నాయకుల్లోనూ, స్వతంత్ర అభ్యర్థుల్లోనూ "గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి." ప్రచారంలో శక్తివంచన లేకుండా శ్రమించిన నేతలకు, ఓటరు దేవుడు ఎవరికి పట్టం కట్టాడో తెలియడానికి మరికొద్ది గంటలే సమయం ఉంది.

### రికార్డు స్థాయిలో పోలింగ్:

గణాంకాల విశ్లేషపెద్దపల్లి జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ సహా పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల్లో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. జిల్లా వ్యాప్తంగా సగటున 70.33 శాతం పోలింగ్ నమోదు కాగా, పట్టణ ప్రజలు అభివృద్ధి వైపు మొగ్గు చూపారా? లేదా అధికార పక్షంపై వ్యతిరేకత చూపారా? అన్నది చర్చనీయాంశంగా మారింది. సుల్తానాబాద్ మున్సిపాలిటీ: ఇక్కడ అత్యధికంగా 81.53 శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తం 16,824 ఓటర్లలో 13,716 మంది ఓటు వేశారు.

**మంథని:** ఈ పురపాలికలో 14,402 మందికి గాను 11,056 మంది ఓటు వేయడంతో 76.76 శాతం పోలింగ్ నమోదైంది.

**పెద్దపల్లి:** జిల్లా కేంద్రంలో 43,789 ఓటర్లు ఉండగా, 32,201 మంది తమ హక్కును వినియోగించుకున్నారు (73.54 శాతం). **రామగుండం కార్పొరేషన్:** జిల్లాలోనే అతిపెద్ద నగరపాలక సంస్థ అయిన రామగుండంలో 1,79,624 మంది ఓటర్లు ఉండగా, 1,24,520 మంది ఓటు వేయడంతో 69.32 శాతం పోలింగ్ నమోదైంది.

**భారీ భద్రత..** పారదర్శక లెక్కింపుకౌంటింగ్ ప్రక్రియ కోసం జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. సీపీ అంబర్ కిషోర్ పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమల్లో ఉంది. సిసి కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎప్పటికప్పుడు లెక్కింపును పర్యవేక్షిస్తున్నారు. అభ్యర్థులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలోనే ఈవీఎంల సీళ్లను తొలగించి, రౌండ్ల వారీగా ఫలితాలను ప్రకటించనున్నారు.

### ప్రధాన పార్టీల ధీమా.. ఓటరు నాడి ఎటు?

ప్రచారంలో శక్తివంచన లేకుండా శ్రమించిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు తమదే విజయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈసారి పురపోరు కేవలం రాజకీయ ప్రతిష్టకే కాకుండా, నగరాల అభివృద్ధి, పాలనలో పారదర్శకత వంటి అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణగా మారింది. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొనడం ఫలితాలపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. మధ్యాహ్నం లోపే మెజారిటీ వార్డుల ఫలితాలు వెలువడే అవకాశం ఉండటంతో, కౌంటింగ్ కేంద్రాల వద్ద కార్యకర్తల సందడి నెలకొంది.

### స్వతంత్రుల జోరు.. ప్రధాన పార్టీలకు ముచ్చెమటలు!

ఈసారి ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు స్వతంత్ర అభ్యర్థులు మరియు తిరుగుబాటుదారులు పెద్ద సవాలుగా నిలిచారు. జిల్లాలోని 124 వార్డులకు గాను మొత్తం 581 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, అందులో గణనీయమైన సంఖ్యలో స్వతంత్రులు ఉన్నారు.

**రెబల్స్ సెగ:** పార్టీ టికెట్ దక్కని పలువురు సీనియర్ నేతలు స్వతంత్రులుగా పోటీ చేసి, ప్రధాన పార్టీల ఓట్లను భారీగా చీల్చినట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

**కింగ్ మేకర్లు:** ఒకవేళ ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ రాకపోతే, గెలిచిన స్వతంత్రులే 'కింగ్ మేకర్లు' అయ్యే అవకాశం ఉంది. మేయర్ లేదా ఛైర్మన్ పీఠం దక్కించుకోవడానికి స్వతంత్రుల మద్దతు కీలకం కానుండటంతో, ఇప్పుడే ప్రధాన పార్టీల నుంచి వారికి 'గాలం' మొదలైంది.

### మున్సిపల్ పీఠం ఎవరిది?

ఈసారి ఎన్నికలు రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి.. ప్రచారం ప్రారంభం నుంచే ఇంటింటికీ తిరిగి, సోషల్ మీడియా వేదికగా వ్యూహాలు రచించిన ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపుపై ధీమాతో ఉన్నారు. కేవలం స్థానిక ప్రతినిధుల ఎంపికే కాకుండా, నగర అభివృద్ధి, పాలనలో పారదర్శకత వంటి అంశాలు ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఈ ఎన్నికల తీర్పు జిల్లాలోని ప్రధాన రాజకీయ నాయకుల భవిష్యత్తును కూడా నిర్ణయించనుంది. మరికొద్ది గంటల్లో వెలువడే ఈ ఫలితాల కోసం యావత్ జిల్లా ప్రజానీకం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.



## పెద్దపల్లి మున్సిపాలిటీపై

# కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి, మున్సిపాలిటీపై పార్టీ జెండాను ఎగురవేయడం ఖాయమని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ అభ్యర్థులు, నాయకులతో కలిసి పోలింగ్ సరళిని ఆయన సమీక్షించారు. శుక్రవారం జరగనున్న ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నాయకులకు, కార్యకర్తలకు కీలక సూచనలు మరియు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మున్సిపాలిటీలోని 36 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత 20 రోజులుగా పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు మరియు ఎన్నికల ఇన్చార్జులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఆదరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పెద్దపల్లి పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి మరిన్ని మన్ననలు పొందుతామని పేర్కొన్నారు. ఈ సమీక్షా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, సర్పంచ్‌లు, ఎన్నికల ఇన్చార్జులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు

# సర్వం సిద్ధం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని 5 మున్సిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియ కేంద్రాన్ని ఎస్.కె.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయగా ఈ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు.కౌంటింగ్ ఏర్పాట్లను, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. కౌంటింగ్ టేబుళ్ల అమరికపై అధికారులతో చర్చించారు. సిబ్బందికి కేటాయించిన బాధ్యతలపై మార్గదర్శకాలు ఇచ్చారు. ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అభ్యర్థుల ఏజెంట్లకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈవీఎంల భద్రతా ప్రమాణాలను అధికారులు తనిఖీ చేశారు. మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అత్యవసర సేవలకు ప్రత్యేక ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కౌంటింగ్ రోజున సిబ్బంది సమయానికి హాజరుకావాలని సూచించారు.ఫలితాల ప్రకటనలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజాస్వామ్య ప్రక్రియను గౌరవించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు.ఎన్నికలు శాంతియుతంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని వెల్లడించారు.ఈ కార్యక్రమం లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, స్పెషల్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు, మరియు తదితరులు పాల్గొన్నారు.